

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 142 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 8 జనవరి 2025 | వెల : 4/-




## మోగిన నగారా

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఈసీ
- ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారు
- ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవు
- రిగ్గింగ్‌కు అవకాశం లేదు
- ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు
- ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించింది
- త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుంది

# గులాబీ కమలంగా మారుతుందా?

- బీజేపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత మార్పులపై దృష్టి పెట్టింది.
- భవిష్యత్తు కార్యక్రమాలకు ప్రణాళికలను రూపోందించడంపై ఫోకస్
- గత ఎన్నికల లక్ష్యాలను, గెలుపోటములపై సంస్థాగతంగా అంతర్మధనం చేసుకునే పనిలో పడింది ఆ పార్టీ..
- అంతేకాదు భవిష్యత్తులో బలోపేతం అయ్యే మార్గాలను అన్వేషించడంపై కూడా ఫోకస్ పెడుతోందంట

హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిన బీజేపీ ఇప్పుడు పార్టీ సంస్థాగత మార్పులపై దృష్టి పెట్టింది. భవిష్యత్తు కార్యక్రమాలకు ప్రణాళికలను రూపోందించడంపై ఫోకస్ చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మిషన్ 90 అంటూ.. తొంబై స్థానాలు సాధించడమే లక్ష్యంగా, బీసీ ముఖ్యమంత్రి నినాదంతో మందుకు వెళ్లిన కాషాయ పార్టీ కేవలం ఎనిమిది స్థానాలకే పరిమితం అయ్యింది. సేమ్ సీన్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా రిపీట్ అయ్యింది. వికసిత్ భారత్ లక్ష్యంగా, ఫిర్ ఎక్ బర్ మోడీ నినాదంతో, తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాల్లో డబుల్ డిజిట్ స్థానాలు సాధించే దిశగా ఎన్నికల బరిలో దిగిన బీజేపీ ఎనిమిది స్థానాలకు పరిమితం అయ్యింది. అదటుంచితే ప్రస్తుతం గత ఎన్నికల లక్ష్యాలను, గెలుపోటములపై సంస్థాగతంగా అంతర్మధనం చేసుకునే పనిలో పడింది ఆ పార్టీ.. అంతేకాదు భవిష్యత్తులో బలోపేతం అయ్యే- మిగతా3లో




## ఫాస్టాగ్ తప్పనిసరి..!

- అక్కడ ఏప్రిల్ 1 నుంచి అన్ని వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి..!
- వాహనానికి ఫాస్టాగ్ అంటించి ఉంటే టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు.
- అందరూ ఫాస్టాగ్‌లను తీసుకోకపోవడంతో పూర్తిగా రద్దీ తగ్గడం లేదు.
- అన్ని వాహనాల యజమానులు ఫాస్టాగ్‌లను తీసుకోవడం తప్పనిసరి చేసింది.



# నేనే తప్పు చేయలేదు... ఎలాంటి విచారణకైనా సిద్ధమే

భారత న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉందన్న కేటీఆర్

కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట హాజరయ్యానన్న కేటీఆర్

హైకోర్టు అనుమతిస్తే న్యాయవాదులతో కలిసి విచారణకు హాజరవుతానన్న కేటీఆర్

హైదరాబాద్

ఫార్ములా ఈ-కార్ రేసులో తాను తప్పు చేయలేదని, ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని... భారత న్యాయస్థానాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈరోజు హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల తన నివాసంలో ఆయన మాట్లాడుతూ... తనపై పెట్టిన కేసు కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యానన్నారు. తనపై పెట్టింది అక్రమ కేసు - మిగతా3లో



## సీఎం నివాసం నుంచి నన్ను మళ్లీ గెంటేశారు

- అతిషి సంచలన వ్యాఖ్యలు
- అవసరమైతే ఢిల్లీ ప్రజల ఇళ్లకు వెళ్లి అక్కడ ఉండటానికి కూడా తాను సిద్ధమే
- బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నన్ను సీఎం నివాసం నుంచి సోమవారం రాత్రి గెంటేసింది
- ఇలా జరగడం గత మూడు నెలల్లో ఇది రెండోసారి
- ఇళ్లు లాక్కోవడం, మాపై బురదచల్లడం, కుటుంబ సభ్యులపై నిందలు వేయడం వంటి పనులతో మమ్మల్ని పనిచేయకుండా చూడాలనేది బీజేపీ ఆలోచనగా ఉంది.



## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదిలీ!

### ‘సుప్రీం’ కొలీజియం సిఫారసు

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే బదిలీకానున్నారు. ఆయనను బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం మంగళవారం కేంద్ర న్యాయశాఖకు సిఫారసు చేసింది. పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించాలని కోరింది. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్‌ను ఢిల్లీ హైకోర్టుకు, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధేను బాంబే హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది.

**2023 జులైలో పదోన్నతిపై వచ్చిన జస్టిస్ అలోక్ అరాధే..**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాధే గతేడాది జులైలో నియామకమయ్యారు. సీజేగా ఉన్న జస్టిస్ ఉజ్జల్ భుయాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జస్టిస్ అలోక్ అరాధేను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై తెలంగాణ హైకోర్టు సీజేగా బాధ్యతలు స్వీకరించారు. 1964 ఏప్రిల్ 13న రాయ్‌పూర్‌లో జన్మించిన జస్టిస్ అలోక్ 1988లో న్యాయవాద వృత్తిలోకి వచ్చారు. 2009 డిసెంబరు 29న మధ్యప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా - మిగతా3లో

# ఆత్మీయ భరోసా సర్వే షురూ

- తాజాగా ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది
- దీన్ని అమలు చేయడానికి వేగంగా చర్యలు చేపడుతోంది.
- యాసంగి సీజన్ పంటల సాగు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది
- మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు
- అందులో 500 ఎకరాల్లో సాగు చేసిన పంటలు నమోదు చేస్తారు




హైదరాబాద్

రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. తాజాగా ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. దీన్ని అమలు చేయడానికి వేగంగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పంట పొలాల్లో ఉపగ్రహ సర్వే చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు వీలైనంత ఎక్కువ సాయం చేసేందుకు అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో కీలక పథకాలు ప్రకటించి అమలు చేసే దిశగా చర్యలు చేపడుతోంది. తాజాగా.. యాసంగి సీజన్ పంటల సాగు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. అందులో 500 ఎకరాల్లో సాగు చేసిన పంటలు నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ అతి వేగంగా జరగలాని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీన్ని ఈ నెల 6న ప్రారంభించి.. - మిగతా3లో

# మోగిన నగారా

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు-2025 షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికలను నిర్వహించనున్నట్టు తెలిపింది. ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడుతాయని పేర్కొంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆ వివరాలను వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలన ఉంటుంది, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**ఎన్నికల్లో అవకతవకలకు తావులేదు**

నిర్దిష్ట గ్రూపులను టార్గెట్ చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు (రాజకీయ పార్టీలు) చేస్తున్న దుష్ప్రచారాన్ని రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారని అన్నారు. ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవని, రిగ్గింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారని, ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించిందని, త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుందని చెప్పారు. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటడం దేశంలో మహిళా సాధికారతను బలంగా చాటుతోందన్నారు.




కాగా, ఢిల్లీ ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి ఫిబ్రవరి 23వ తేదీతో ముగియనుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను అప్పట్లో జనవరి 6న ప్రకటించగా, ఫిబ్రవరి 8న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 11న ఫలితాలు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో ఆప్ 62 స్థానాలు గెలుచుకుని విజయభేరి మోగించింది. బీజేపీ 8 సీట్లు దక్కించుకుంది. 2013, 2015, 2020లో జరిగిన ఎన్నికల్లో ఆప్ విజయం సాధించి వరుసగా నాలుగో సారి ఢిల్లీలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వడంటూ అభివృద్ధి మంత్రంతో ఈసారి ఎన్నికల్లో బీజేపీ ప్రజల ముందుకు వెళ్తోంది. కాంగ్రెస్ పార్టీ సైతం బీజేపీ, ఆప్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నందున కాంగ్రెస్ ఒక్కటే ప్రత్యామ్నాయమని, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేస్తోంది.

ఈవీఎం అవకతవకలు, రిగ్గింగ్‌కు తావులేదు: ఈసీ

నిర్దిష్ట గ్రూపులను టార్గెట్ చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు (రాజకీయ పార్టీలు) చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారని అన్నారు. ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవని, రిగ్గింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారని, ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించిందని, త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుందని చెప్పారు. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటడం దేశంలో మహిళా సాధికారతను బలంగా చాటుతోందన్నారు

ఎన్నికల జాబితాలో అవకతవకలపై ఇప్పటికీ కథనాలు వస్తున్నాయని, ఈ విషయంలో 70 స్టెప్స్ ఉంటాయని, ఎన్నికల జాబితా, ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంలు, పోలింగ్ స్టేషన్లు, ఫార్స్ 17 (సీ), కౌంటింగ్ స్టేషన్లు ఉంటాయన్నారు. పార్టీలు, అభ్యర్థులు అక్కడ తమతో ఉంటారని చెప్పారు. "ఎన్నికల జాబితాలు రూపొందించేటప్పుడు రెగ్యులర్ సమావేశాలు ఉంటాయి. ఫామ్-6 లేకుండా సాధ్యం కాదు. ప్రతి దశలోనూ బీఎల్ఏను నియమించుకునే హక్కు ఉంటుంది. అభ్యంతరాలు తలెత్తితే ప్రతి పార్టీతో షేర్ చేసుకుని దానిని వెబ్‌సైట్‌లో ఉంచుతాం. ఫామ్7 సమర్పించేంత వరకూ పేర్లు తెలగించడం సాధ్యం కాదు" అని రాజీవ్ కుమార్ తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్ ఇదే..

రాజీవ్ కుమార్ ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలన ఉంటుంది, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని రాజీవ్ కుమార్ చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# టీడీఆర్ లెక్క 150 కోట్లపైనే

**తిరుపతి :** తిరుపతి నగర పాలక సంస్థకు ఏకంగా 150కోట్లు రూపాయలు నష్టం చేకూర్చారని విజిలెన్స్ నివేదికలో తేల్చింది. మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం సేకరించిన అస్తులను కమర్షియల్ గా మార్చి వాటి విలువ పెంచి అయిన వారికి ఇష్టానుసారం టీడీఅర్ బాండ్స్ ఇచ్చారని దీంతో నగర పాలక సంస్థ నష్ట పోయిందని నివేదిక తేల్చి చెప్పింది. మాస్టర్ ప్లాన్ రహదారుల పేరుతో భూమన గ్యాంగ్ చేసిన దందా బయటపడిందని అంటున్నారు. ఈ స్కాంలో భూమనతో పాటు పలువురు వైసీపీ నేతలు, ప్రభుత్వం యంత్రాంగం మెడకు ఈ ఉచ్చు బిగుసుకోవడం ఖాయమంట.వైసీపీ పాలకులు అయిన వారికి ఇష్టానుసారం ప్రభుత్వ ధనాన్ని దోచి పెట్టారు. వివిధ పథకాల పేరుతో తమ వారికి అయాచిత లబ్ది చేకూర్చారు. దీంతో పాటు తాము లబ్ధిపొందారు..ఈ విధంగా జరిగింది తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం.. మొత్తం మాస్టర్ ప్లాన్ రహదారుల్లో ఏకంగా 104 రహదారుల నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. 2003 సంవత్సరం చివర్లో హడావుడిగా నిర్మాణం పనులు నెత్తికెత్తుకున్నారు.. ఇందులో బాగంగా 23 రహదారుల నిర్మాణం పూర్తి చేసారు.అయితే వాటి కోసం 1,389 అస్తులను సేకరించారు. వారికి పరిహారం ఇవ్వడానికి నిధులు లేక పోవడంతో టీడీఅర్ బాండ్ల ఇవ్వడం మొదలు పెట్టారు. అక్కడే అసలు మతలబు జరిగింది. . ఆ రహదారులు వేస్తుంది తమ అస్తుల విలువ పెంచుకోవడానికే అని అప్పట్లో విమర్శలు వచ్చాయి.. దానికి తగ్గట్లు గానే వైసీపీ హయాంలో రహదారులు వేసిన ప్రాంతాలలో ఆ పార్టీ కీలక నేతలు అయిన సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డితో పాటు స్థానిక నేతలు, కార్పొరేటర్ల , చివరికి గల్లీ నేతల అస్తులు కూడా ఉన్నాయి. కొత్త రహదారులు వేయడం పుణ్యమాని వాటి ధరలు పెరిగి పోయాయి.ఇక అదే సమయంలో సదరు నాయకులు తమ అస్మదీయులకు న్యాయం చేయాలని భావించారు. అందులో భాగంగా రెసిడెన్షియల్ ఏరియాలను సైతం కమర్షియల్‌గా మార్చి వేశారు.. అందుకు గాను తమ వారితో అప్పటి కప్పుడు రహదారి వేస్తున్న ప్రాంతాలలో కమర్షియల్ షెడ్స్ వేయించడం లాంటి కార్యకలాపాలు



చేయించారు. చిన్న పాటి హోటల్స్ పెట్టించారు. వాటిని చూపిస్తూ అ ఏరియా మొత్తం కమర్షియల్ లెక్కలతో రికార్డులు తయారు చేయించారు. ఆ విధంగా వారు చేయడంతో పెద్ద ఎత్తున నగర పాలక సంస్థ కు ఖజానాకు నష్టం వాటిల్లింది. దానికి తోడు రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులతో మార్కెట్ వాల్యు పెంచి అంచనాలు వేయించారు.మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం మొత్తం 1,389 అస్తులను సేకరించగా అందులో టీడీఅర్ బాండ్ల జారీకి అర్హమైనవని 1,149గా తేల్చారు. ఎన్నికల లోపే హడావుడిగా 442 బాండ్ల ను జారీ చేశారు. ఇంకా 707 ఆస్తులకు సంబంధించి బాండ్ల ను జారీ చేయాల్సి ఉంది. అప్పట్లోనే వీటి పైన టీడీపీ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడంతో వాటిపై అప్పటి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అయిన లక్ష్మి విచారణకు అదేశించారు. దాంతో మిగతా స్థలాలకు టీడీఆర్ బాండ్లు జారీ చేయలేక పోయారు. జారీ చేసిన టీడీఆర్ బాండ్ల విలువ 850 కోట్లు కాగా అందులో అనవసరంగా 150 కోట్లు పెంచారని .. వాస్తవ విలువ 700 కోట్లుగా విజిలెన్స్ తేల్చి చెప్పింది.మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించింది మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డేనంట.. భూమనతో పాటు ఆయన కూమారుడు మాజీ డిప్యూటీ మేయర్, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భూమన అభినయ్‌రెడ్డితో పాటు అప్పట్లో పనిచేసిన నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, టౌన్ ప్లానింగ్ , నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులు దందా మొత్తం నడిపించారని అంటున్నారు. భూమన కరుణాకరరెడ్డి పర్సనల్‌గా తీసుకుని నడిపించిన ఈ తతంగంలో ఎవరి వాటాలు వారికి ముట్టాయంటున్నారు. మొత్తం వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరుగుతుండటంతో మరింత మంది పాత్ర బయటపడే అవకాశముందంట. దీనికి సంబంధించి తమ కంటే రిజిష్ట్రేషన్ శాఖ సిబ్బంది ప్రధానంగా ఇరుక్కు పోతారని? తమకేమి నష్టం లేదని తిరుపతి టౌన్ ప్లానింగ్ అధికారులు అంతర్గత సంభాషణల్లో అంటున్నారంట.. మొత్తం మీద మున్సిపల్ శాఖ సైతం దీనిపై అనంతపురం అర్జేడీ విశ్వనాథ్ అధ్వర్యంలో ఎంక్వయిరీ చేయించింది. ఆ నివేదిక కూడా బయట పడితే ఈ కుంభకోణంలో తిమింగలాలతో పాటు చిన్నా చితకా చేపల భాగోతం కూడా బయటపడుతుందంటున్నారు.

## మరికొద్ది రోజుల్లో బడ్జెట్ .. ఎలా ఉండబోతోంది?

**న్యూఢిల్లీ :** మరికొద్ది రోజుల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025- 26 ఆర్థిక బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. అలాంటి వేళ.. ఈ బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం ఎలా ఉండబోతుంది. భవిష్యత్తులో పన్నులను సులభతరం చేస్తారా? ఉద్యోగస్తులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేలా మంత్రి నిర్మలమ్మ ఏమైనా మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టే అవకాశాలున్నాయా? అనే సందేహాలు సర్వత్ర వ్యక్తమవుతోన్నాయి. అయితే రానున్న బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోనేందుకు పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించేందుకు అవకాశం ఉందని సమాచారం. అందులోభాగంగా పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఈ బడ్జెట్‌లో ఆకర్షణీయమైన మార్పులు చేయాలని ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ఆలోచనతో ఉన్నట్లు ఓ చర్చ అయితే సాగుతోంది. 2020 నాటి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. తద్వారా పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్‌లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. ఉదాహరణకు.. ఏడాదికి రూ.15 లక్షలు సంపాదించే వ్యక్తి ప్రస్తుతం రూ.1.95 లక్షల పన్నులు చెల్లిస్తున్నారు. అదే పాత విధానంలో రూ.2.73 లక్షలగా ఉండేది. ఇక పన్ను చెల్లింపుదారులు.. పాత, కొత్త పన్నుల చెల్లించే విధానాల్లో దేనినైనా ఎంచుకోవచ్చనే విధానాన్ని తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే 2021, 2022 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. కొత్త పన్ను విధానం అంటే.. ఐటీఆర్ ఇ -ఫైలింగ్ పోర్టల్‌లో డిఫాల్ట్ ఎంపికగా మారింది. ఇక పన్ను చెల్లింపుదారులు ఇప్పటికీ పాత పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. అలాగే వారు తమ రిటర్న్‌లను దాఖలు చేసే ముందు తప్పని సరిగా.. తమ ఎంపికను స్పష్టం చేయాల్సి ఉంది. అలాగే కీలక మార్పులు సైతం చేశాయి. వార్షిక వేతనం రూ. 7 లక్షలు సంపాదన వరకు పన్నును మినహాయించారు. అలాగే ఆరు ట్యాక్స్ స్లాబ్‌లను ఐదుకు కుదించారు. ప్రాథమిక మినహాయింపు పరిమితి రూ. 2.5 లక్షల నుంచి రూ. 3 లక్షలకు పెంచారు. జీతం పొందే వ్యక్తులకు రూ. 50 వేల సాండర్డ్ డిడక్షన్‌ను ప్రవేశపెట్టారు. ఇక 2024 బడ్జెట్‌లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ది చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచబడింది. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు. మరికొద్ది రోజుల్లో ప్రజల ముందుకు రానున్న ఈ బడ్జెట్‌లో.. మధ్య తరగతి ప్రజలు, పన్ను చెల్లింపుదారుల ఆర్థిక స్థితిగతలను పట్టించుకోని వారికి అనుగుణంగా ఈ పన్ను విధానంలో మార్పులు ఉంటాయనే భావన వ్యక్తమవుతోంది.

## పార్టీకి, పదవికి ట్రూడో రాజీనామా


**న్యూఢిల్లీ :** కొద్ది గంటల ఊహాగానాల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో లిబరల్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన పదవికి, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. కొత్త నాయకుడిని ఎన్నుకునే వరకూ ఆయన ప్రధానిగా కొనసాగనున్నారు. ఈ క్రమంలో ఆ దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్న తర్వాత బాధ్యతల నుంచి వైదొలుగుతానని ట్రూడో చెప్పారు. ఆయన రాజీనామాతో దాదాపు 10 ఏళ్ల అధికారానికి ముగింపు పలికినట్లవుతుంది. కాగా.. దేశవ్యాప్తంగా ట్రూడోపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోవడంతో.. లిబరల్ పార్టీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ క్రమంలో సొంత పార్టీ నేతల నుంచి కొంతకాలంగా డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో ఆయన ఈ మేరకు ప్రకటించారు.

## ఫాస్టాగ్ తప్పనిసరి..!



దేశంలోని టోల్ ప్లాజాలలో టోల్ ట్యాక్స్ చెల్లించడానికి ఫాస్టాగ్ లను వినియోగిస్తున్నారు. వాహనానికి ఫాస్టాగ్ అంటించి ఉంటే టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు. వాహనానికి అంటించి ఉన్న ఫాస్టాగ్ స్టిక్కర్ అటోమేటిక్‌గా స్కాన్ అవుతుంది. వాహనదారుడి బ్యాంకు ఖాతా నుంచి టోల్ రుసుము నేరుగా డిడక్ట్ అయ్యి టోల్ ప్లాజా ఖాతాలో చేరుతుంది. ఫాస్టాగ్‌ల ద్వారా కాకుండా నగదు రూపంలో టోల్ ఫీజు చెల్లించాలంటే ఒక్కో వాహనదారుడికి కనీసం ఒక నిమిషం సమయం పడుతుంది. దాంతో వాహనాదారులు బారులు తీరి చాలాసేపు వేచిచూడాల్సి వస్తుంది. అందుకే ఫాస్టాగ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి నుంచి టోల్ ప్లాజాల దగ్గర రద్దీ కొంతమేరకు తగ్గింది. అయితే అందరూ ఫాస్టాగ్‌లను తీసుకోకపోవడంతో పూర్తిగా రద్దీ తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ ప్లాజాల దగ్గర నగదు చెల్లింపుల కోసం వాహనాల క్యూలైన్‌లు లేకుండా చేయడం కోసం.. పూర్తిస్థాయిలో ఫాస్టాగ్‌లను అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించింది. అంటే అన్ని వాహనాల యజమానులు ఫాస్టాగ్‌లను తీసుకోవడం తప్పనిసరి చేసింది. దాంతో టోల్ ప్లాజాల దగ్గర నగదు చెల్లింపులకు ఫుల్‌స్టాప్ పెట్టబోతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ నూతన నిబంధనను అమల్లోకి తేనున్నట్లు ప్రకటించింది.

## సీఎం నివాసం నుంచి నన్ను మళ్లీ గెంటేశారు..



**న్యూఢిల్లీ:** సీఎం అధికార నివాసం నుంచి బీజేపీ తనను మరోసారి గెంటేసిందని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఢిల్లీ ప్రజల ఇళ్లకు వెళ్లి అక్కడ ఉండటానికి కూడా తాను సిద్ధమేనని అన్నారు. "ఈ రోజు అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నన్ను సీఎం నివాసం నుంచి సోమవారం రాత్రి గెంటేసింది. ఇలా జరగడం గత మూడు నెలల్లో ఇది రెండోసారి. ఇళ్లు లాక్కోవడం, మాపై బురదచల్లడం, కుటుంబ సభ్యులపై నిందలు వేయడం వంటి పనులతో మమ్మల్ని పనిచేయకుండా చూడాలనేది బీజేపీ ఆలోచనగా ఉంది. వాళ్లు మా ఇళ్లు లాక్కుని, మా పనులను అడ్డుకోవచ్చు కానీ ఢిల్లీ ప్రజల కోసం పనిచేయాలనే మా తపనను అడ్డుకోలేరు. అవసరమైతే ఢిల్లీవాసుల ఇళ్లకు వెళ్లి వాళ్లతోనే ఉండి ప్రజల కోసం పని చేస్తాను" అని అతిషి తెలిపారు. మూడు నెలల క్రితం కూడా ఇలాగే చేశారని, తన వస్తువులన్నింటినీ రోడ్డుపైకి విసిరేశారని అతిషి ఆక్షేపణ తెలిపారు. బీజేపీ ఒకటి గుర్తుంచుకోవాలని, ఇవాళ మరోసారి సీఎం నివాసం నుంచి గెంటేసినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకొంటామని చెప్పారు. ఢిల్లీలోని ప్రతి మహిళలకు ప్రతినెలా రూ.2,100 ఆర్థిక సాయం, పూజారులు, గ్రంథులకు రూ.18,000 గౌరవ వేతనం, వయోవృద్ధులకు సంజీవని యోజన కింద ఉచిత వైద్యం అందించేదుకు తాము వాగ్దానం చేశామని, దానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

## అది కాంప్రమైజ్డ్ కమిషన్ ఆఫ్ ఇండియా..
## ఈసీపై ఆదిత్య థాకరే కామెంట్స్



కేంద్ర ఎన్నికల సంఘంపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ నాయకుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఆదిత్య థాకరే తీవ్ర విమర్శలు చేశారు. ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యం కాదంటూ భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. ఈవీఎంల ట్యాంపరింగ్ కచ్చితంగా జరుగుతున్నదని థాకరే ఆరోపించారు. ట్యాంపరింగ్ జరగడంలేదని సీఈసీ ఏ ఆధారంతో చెబుతున్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఒక ఎక్స్‌పెరిమెంట్ చేయాలని.. ఈవీఎంలను, బ్యాలెట్ పేపర్లను పక్కపక్కన పెట్టి వాటిని ట్యాంపరింగ్ చేయవచ్చో లేదో గమనించాలని ఆదిత్య థాకరే సూచించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు చూస్తే.. అది కాంప్రమైజ్డ్ కమిషన్ ఆఫ్ ఇండియాలా కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇవాళ ఉదయం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈవీఎంల గురించి మాట్లాడారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతున్నదన్న ప్రతిపక్షాల విమర్శలను ఆయన తోసిపుచ్చారు. ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యంకాదని, ఈవీఎంల ట్యాంపరింగ్ చేయవచ్చనడానికి ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ఈవీఎంలను అనుమానించాల్సిన అవసరం లేదని చెప్పారు.

# గులాబీ కమలంగా మారుతుందా?

-మొదటిపేజీ తరువాయి

మార్గాలను అన్వేషించడంపై కూడా ఫోకస్ పెడుతోందంట.రాష్ట్రంలో ఎన్నికలు గడిచి ఏడాది పూర్తయింది. ఇక వచ్చే నాలుగేండ్లలో ఎదురయ్యే సవాళ్లను ఎదురుకునేందుకు కమలదళం వ్యూహాలను రచిస్తోంది. గత ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాలను సాధించనప్పటికి ఎనిమిది పార్లమెంట్ స్థానాలను సాధించడంతో ఆ పార్టీలో కొంత ఉత్సాహం కనిపిస్తుంది. అదే జోష్ రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకు నడిపించగలిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీని నిలబెట్టోచ్చని, కచ్చితంగా రాష్ట్రంలో బలమైన పార్టీగా ఎదుగొచ్చనే అంచనాలలో కాషాయ దళాలున్నట్టు తెలుస్తోంది.అందులో భాగంగానే జాతీయ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీని మార్పులు చేసే ప్రయత్నంలో పార్టీ వర్గాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే జాతీయ స్థాయి నుంచి, బూత్ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీ ఎన్నికలు జరుపుకుంటుంది. బలమైన నేతలకు పార్టీ పగ్గాలు అప్పజెప్పేందుకు అధిష్టానం ప్రయత్నం చేస్తోంది.దేశంలో, రాష్ట్రంలో బలమైన శక్తిగా నిలబడాలంటే బలమైన నేతను అధ్యక్ష పదవిపై ఉంచాలనే యోచనలో అధిష్టానం ఉందంట. అందులో భాగాంగనే తెలంగాణలో అధ్యక్ష్య పీఠాన్ని బలమైన సామజిక వర్గానికి చెందిన నేతకు ఇవ్వాలని అధిష్టానం చూస్తున్నప్పటికి, ఆ పదవికి మాత్రం డిమాండ్ చాలా ఉంది. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం అరడజను మంది నేతలకు పైగా పోటీ పడుతూ ఎవరికి వారే తమతమ ధీమాను వ్యక్తపరుస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఆ క్రమంలో అధిష్టానం అధ్యక్ష పీఠం ఎవరికి కట్టబెడుతోందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మాసం చివరి కల్ల అధ్యక్ష ఎంపిక ప్రక్రియ పూర్తి నూతన అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. అధ్యక్ష ఎన్నిక, నియామకం అనంతరం రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడానినికి ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలను ప్రోత్సహించాలని కాషాయ నేతలు భావిస్తున్నారంట.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ను గ్రౌండ్ లేవల్లో ఖాళీ చేయడానికి కాషాయ నేతలు స్కెచ్ గీస్తున్నారంట. అందుకే ప్రధానంగా బీఆర్ఎస్ ను టార్గెట్ చేసుకుని భవిషత్తుకు మార్గాలు వేసుకోవాలనే యెచనలో కాషాయ నేతలున్నట్టుగా తెలుస్తోంది. అంతేకాదు వచ్చే స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని, మంచి మేజారిటీ స్థానాలు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. మొత్తం మీద గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాలను అందుకోనప్పటికి? ఊహించని దానికంటే ఓటింగ్ పర్సెంటేజీని పెంచుకొని జోష్ మీదున్న కాషాయ నేతలు ఆ దిశగా ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# గులాబీ డైవర్షన్ పాలిటిక్స్



**హైదరాబాద్ :** ప్రస్తుతం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య డైవర్ట్ పాలిటిక్స్. మీడియా అడిగే ప్రశ్నలకు తప్పించుకునేందుకు ఎదుటివారిపై బురద జల్లడం కామన్‌గా మారింది. ప్రస్తుతం తెలంగాణలో అదే జరుగుతోంది. ఫార్ములా ఈ కారు రేస్ కేసు నమోదుతో కేటీఆర్ ఇమేజ్ అమాంతంగా పడిపోయిందన్నది నేతల మాట. విచారణకు హాజరై మరింత దారుణంగా ఉంటుందని గమనించారాయన. ఈ క్రమంలో ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఫార్ములా కేసులో తొలిసారి ఏసీబీ ముందు విచారణకు హారవుతున్నారు కేటీఆర్. ఆయన కచ్చితంగా విచారణకు హాజరు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. విచారణకు వెళ్లకుంటే దాన్ని షాకుగా చూపించి న్యాయస్థానంలో బెయిల్ రద్దు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ వ్యవహారాన్ని డైవర్ట్ చేసేందుకు పార్టీ నుంచి కొత్త పల్లవి ఎత్తుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపట్టాలని ప్లాన్ చేసినట్టు పార్టీ వర్గాల నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది.ఇదిలావుండగా మీడియా ముందుకొచ్చిన కేటీఆర్.. మనసులో ఏ ముందో చెప్పాల్సిన నాలుగు ముక్కలు చెప్పేవారు. ఆ తర్వాత వివిధ ఛానెళ్లతో మాట్లాడారు. పార్టీలో జరుగుతున్న అంతర్గత కలహాలపై మీడియా ప్రశ్నకు నేరుగా సమాధానం ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. పనికిమాలిన వారు ఇలాంటి స్లోగన్స్ చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తామంతా పని చేస్తున్నామన్నారు. చివరి వరకు ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పకనే చెప్పేశారు. కేసీఆర్ మీ నాయకుడు అన్నప్పుడు.. అసెంబ్లీకి ఎప్పుడు వస్తున్నారు అనే ప్రశ్నకు సరిగా సమాధానం ఇవ్వలేదు.బీఆర్ఎస్ పార్టీలో ఏదో జరుగుతుందన్నది వాదన మరింత బలపడింది. ఈ మధ్యకాలం లో కేటీఆర్ మాటలు సరిగా లేవన్నది కొందరి మాట. ఒకప్పుడు హుందాగా ప్రవర్తించే వారని, ఇప్పుడదేమీ కనిపించలేదని అంటున్నారు. గతంలో పొరుగు రాష్ట్రం ఏపీలో వైసీపీ నేతలు ఇలాగే మాట్లాడేవారని, దాన్ని ఫాలో అవుతున్నారా? అంటూ సోషల్ మీడియాలో రకరకాల కామెంట్స్ పడిపోతున్నాయి.

# ఉగాది నుంచి రేషన్ కార్డులకు సన్నబియ్యం



**నల్గొండ :** తెలంగాణలో మరో ఎన్నికల హామీ అమలు దిశగా రేవంత్‌రెడ్డి సర్కార్ అడుగులు వేస్తోంది. రేషన్‌కార్డు లబ్ధిదారులందరికీ సన్నబియ?యం అందజేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇప్పుడు అందజేస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం అందజేయనున్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై అదనంగా మరో 1500 కోట్ల భారం పడనుంది. తెలంగాణలోని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్నబియ్యం అందనున్నాయి. పేదలకు రూపాయికే కిలో బియ్యం అందజేస్తున్నా...ప్రజలెవ్వవరూ వాటిని తినడం లేదు. కొందరు కనీసం బియ్యం తీసుకోకుండా రేషన్ దుకాణాల్లోనే ఆ మేరకు డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వం అందజేస్తున్న బియ్యం ఏమాత్రం తినడానికి పనికిరావని ప్రజలు చెబుతున్నారు. దీంతో ఆ బియ్యం వివిధ మార్గాల ద్వారా కాకినాడ, చెన్నై పోర్టులకు చేరి అక్కడి నుంచి విదేశాలకు తరలిపోతోంది. దీంతో పేదలకు సన్నబియ్యమే సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ముందుగానే కసరత్తు ప్రారంభించిన సర్కార్....ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు పెద్దఎత్తున సన్న వడ్లు పండించేలా ప్రోత్సహించింది. క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు సైతం ఈసారి సన్న వడ్లు పండించారు.రాష్ట్రంలో మొత్తం 89.60 లక్షల మంది రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరందరికీ బియ్యం పంపిణీ చేయాలంటే నెలకు 2 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతుంది. ఏటా 24 లక్షల టన్నుల సన్న బియ్యం కావాలని అధికారులు అంచనాలు రూపొందించారు. మొత్తం 2.81 కోట్ల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం రేషన్ బియ్యంపై రాష్ట్రప్రభుత్వం 3వేల600 కోట్ల సబ్సిడీ భరిస్తుండగా... సన్నబియ్యంతో పంపిణీతో మరో 1,500 కోట్లు భారం పెరిగే అవకాశం ఉంది. కొత్త రేషన్ కార్డుల కోసం సుమారు 20 లక్షల మంది ఎదురుచూస్తున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది నుంచే పేదలందరికీ రేషన్‌కార్డులపై ఉచితంగానే సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే కొత్త రేషన్ కార్డుల కోసం 20 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా..వారిలో కనీసం 10 లక్షల మందికి కార్డులు ఇవ్వనున్నట్లు సమాచారం. దొడ్డు బియ?యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలు ఉపయోగంతోపాటు వరి ధాన్యం పండించే రైతులనూ ఆదుకోవచ్చని సర్కార్ భావిస్తోంది. అలాగే రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.బియ్యం బ్లాక్ మార్కెటింగ్‌కు కళ్లెం వేయవచ్చని అంచనా వేస్తోంది. సన్నబియ్యం సేకరణకు కిలోకు 55 రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందులో 36 రూపాయలు కేంద్రం భరిస్తుండగా...మిగిలిన నిధులు రాష్ట్ర ప్రభుత్వమే సర్దుబాటు చేయాల్సి ఉంది. సంక్రాంతి కానుకగానే పేదలకు సన్నబియ్యం పంపిణీకి సర్కార్ ఏర్పాట్లు చేయగా....రైతుల నుంచి సేకరించిన సన్న వడ్లు కనీసం రెండు నెలలైనా నిల్వ చేస్తేనే బాగుంటాయని...ఇప్పటికిప్పుడు కొత్త బియ్యం అందజేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందని అధికారులు సీఎంకు సూచించారు. దీంతో ఉగాది నాటికి బియ్యం సిద్ధం చేసి పంపిణీ చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యోచిస్తోంది

## బెట్టింగ్‌లలో డబ్బులు పోవడంతో మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**ఆదిలాబాద్ :** బెట్టింగ్‌కు యువకుడి బలైన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. జైనాథ్ మండలం పిప్పర్‌వాడ గ్రామానికి చెందిన అలిశెట్టి సాయి (23) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అభ్యుదయ హాస్టల్ కిచెన్ సహాయకుడిగా పని చేసేవాడు. బెట్టింగ్‌లకు అలవాటు పడి.. డబ్బులు పోవడం వల్ల మనస్థాపం చెందాడు. అభ్యుదయ పాఠశాల ఆఫీస్ వంతెనల వద్ద ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తన తండ్రి సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.కాగా.. బెట్టింగ్ యువతకు వ్యసనంగా మారింది. చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే చాలు బెట్టింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని ఇంట్లో కూర్చొనే ఆడుకుంటున్నారు. మనీ వాలెట్‌ను డౌన్లోడ్ చేసుకుని అందులోకి బ్యాంకు ఖాతా, ఫోన్‌పే ద్వారా నగదు బదిలీ చేసుకుంటున్నారు. ఈ బెట్టిగ్ కాయ్ రాజా కాయ్.. అంటూ తన వలలో వేసుకుంటోంది. బెట్టింగ్ భూతం జనం ప్రాణాలు తీస్తూనే ఉంది. ఈ మాయదారి రక్కసిని ఖతం చేసేందుకు ప్రభుత్వాలు, అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. చాపకింద నీరులా తన పని కానిస్తూనే ఉంది. ఈ బెట్టింగ్ మోజులో అమాయక యువకులు.. త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఇంట్లో తెలియకుండా స్నేహితుల వద్ద అప్పులు చేసి పందేలు కాస్తున్నారు. తీరా ఓడిపోవడంతోనట్టేట మునుగుతున్నారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ.. మనస్థాపానికి గురవుతున్నారు. ఆదాయం లేక, ఇంట్లో అడగలేక, మళ్లీ అప్పులుచేయలేక.. ఏం చేయాలో అర్థంకాకపోవడంతో ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.

## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బదిలీ!

-మొదటిపేజీ తరువాయి

నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరి 15న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2016 సెప్టెంబరులో జమ్ము కశ్మీర్ హైకోర్టుకు బదిలీ కాగా.. 2018లో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. కర్ణాటక నుంచి తెలంగాణ హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు. తెలంగాణ హైకోర్టు నుంచి బాంబే హైకోర్టు సీజేగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

## నేనే తప్పు చేయలేదు... ఎలాంటి విచారణకైనా సిద్ధమే

-మొదటిపేజీ తరువాయి

అని, రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. అవినీతిపరులకు ఇతరులు ఏం చేసినా అవినీతిగానే కనిపిస్తుందన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో పైసా అవినీతి జరగలేదన్నారు. తెలంగాణ ఇమేజ్‌ను పెంచేందుకే పార్ములా ఈ-రేస్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తనపై కేసు పెట్టారని ఆరోపించారు. తన లాయర్‌తో కలిసి విచారణకు హాజరవుతానంటే వద్దని చెబుతున్నారని మండిపడ్డారు. హైకోర్టు అనుమతిస్తే తమ న్యాయవాదులతో కలిసి ఏసీబీ విచారణకు హాజరవుతానన్నారు. సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తామన్నారు. దుర్మార్గుల నుంచి చట్టపరంగా రక్షణ కోరుతున్నానన్నారు. ఏసీబీ అధికారులు తన హక్కులకు భంగం కలిగేలా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీకి చెందిన పట్నం నరేందర్ రెడ్డి విచారణలో ఇవ్వని స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు చెప్పారని, తన న్యాయవాది రాకుంటే తన విషయంలోనూ అలాగే చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. అందుకే న్యాయవాదుల సమక్షంలో విచారణ కోరామన్నారు. చివరకు న్యాయం గెలుస్తుందని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి తనపై విమర్శలు చేయడాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా... కేటీఆర్ స్పందించారు. పాపం ఆయనకు కొత్తగా మంత్రి పదవి రావడంతో ఆ ఉత్సాహంతో ఆగడం లేదని ఎద్దేవా చేశారు. ఎవరి వద్ద రియల్ ఎస్టేట్ భూములు లాక్కున్నారు, ఏయే భూములు 30 శాతం నుంచి 40 శాతం రాయించుకున్నారో అన్నీ బయటకు వస్తాయన్నారు.

## ఆత్మీమ భరోసా సర్వే షురూ

-మొదటిపేజీ తరువాయి

8వ తేదీలోగా పూర్తి చేయాలని వ్యవసాయశాఖ నుంచి జిల్లాలకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సర్వే చేస్తున్న సమయంలో ఏవైనా సమస్యలు వస్తే.. ఉన్నతాధికారులను సంప్రదించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు పొలాల బాటపట్టారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.ముఖ్యంగా ఇందిరమ్మ ఆత్మీయ రైతుభరోసా పథకం అమలులో భాగంగా.. ఈ సర్వే చేస్తున్నట్లు అధికారుల్లో చర్చ జరుగుతోంది. సాగయ్యే భూములకే పథకాన్ని వర్తింప చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది..శాటిలైట్ సర్వే ద్వారా.. ప్రత్యేకంగా మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మాత్రమే రైతులకు సంబంధించిన వివరాలను నమోదు చేస్తారు..రైతు పేరు, సర్వే నెంబరు, ఏ పంటలు వేశారు.. ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగుచేశారు అనే వివరాలు సేకరిస్తారని అధికారులు చెబుతున్నారు.పంటలు సాగుచేయని భూమి సర్వే నెంబరు, దాని విస్తీర్ణం వంటి వివరాలను కూడా నమోదు చేయాలని.. వ్యవసాయ శాఖ సూచించింది.ఈ సర్వేకు సంబంధించిన యాప్ అందుబాటులోకి వచ్చిన వెంటనే పంటల వివరాలు నమోదు చేసేందుకు.. క్షేత్రస్థాయి ఉద్యోగులు సిద్ధం అవుతున్నారు.రాష్ట్ర వ్యవసాయశాఖ నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకే సర్వే చేస్తామని.. డివిజన్, మండల స్థాయి అధికారులు చెబుతున్నారు.

గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఏడాదికి రూ.10 వేలు ఇస్తే.. ఈ ప్రభుత్వం రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ ప్రకటించారు.తెలంగాణలోని తండాలు, మారుమూల గ్రామాల్లో ఉన్న భూమి లేని వ్యవసాయ రైతు కుటుంబాలకు.. ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని నామకరణం చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారుభూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం చేయడం హర్షణీయమని.. రైతు కూలీలు అంటున్నారు. ఎలాంటి ఆంక్షల్లేకుండా పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్నారు.

## నిరసనల మధ్యే రైల్వే లైన్ పనులు

**ఖమ్మం :** మూడో రైల్వే లైన్‌కు సంబంధించి ఖమ్మం రైల్వేస్టేషన్‌తో పాటు ఖమ్మం రైల్వేమార్గంలోని పలు ప్రాంతాల్లో పనులు ఉధృతంగా కొనసాగుతున్నాయి. పనుల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ మార్గంలో నడిచే దాదాపు 50కి పైగా రైళ్లను సైతం ఈనెల 9 వరకు తాత్కాలికంగా నిలిపేసి, పనులు చేపడుతున్నారు. ఖమ్మంలె చేపట్టిన మూడో రైల్వే లైన్ పనుల్లో అంతరాయం లేకుండా రైల్వే ఉన్నతాధికారులతో పాటు ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ నిత్యం పర్యవేక్షిస్తున్నారు.రైల్వే లైన్ విస్తరణ కోసం కావాల్సిన భూమిని సేకరిస్తున్నారు. ఇందుకు సంబంధించి మురుగు కాల్వల నిర్మాణం కూడా చేపడుతున్నారు. ప్రస్తుతం ఉన్న మురుగు కాల్వను కూడా మరింత వెడల్పు చేస్తున్నారు. నగరంలోని స్టేషన్ నుంచి మామిళ్లగూడెం, సారథినగర్, బైపాస్‌రోడ్డు ఏరియా, శ్రీనివాసనగర్ సమీప ప్రాంతాల్లో పనులు నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.వాహనాలను వేరే మార్గంలో మళ్లిం చినప్పటికీ ఇబ్బంది తప్పడం లేదు. నగరంలోని 36, 37 డివిజన్ల పరిధిలో పనులు నిర్వహిస్తున్నారు. ట్రాక్ విస్తరణ పనులతో పాటు ఇంటర్ లాకింగ్, విద్యుద్దీకరణ, మురుగు కాల్వల నిర్మాణం తదితర పనులు నిర్వహిస్తున్నారు. ట్రాక్ విస్తరణ కోసం భూసేకరణ కార్యక్రమం కూడా జరుగుతోంది. మధిర, ఎర్రుపాలెం, మోటమర్రి తదితర స్టేషన్లలోనూ పను లు జరుగుతున్నాయి. అయితే ఎర్రుపాలెం ప్రాంతంలో పనులు ఇప్పటికే పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. ఖమ్మం, మధిరలో ఇంకా భూసేకరణ పూర్తి కాలేదు.భూసేకరణ పూర్తయితే మరింత వేగంగా పనులు జరగడానికి అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖమ్మం, మధిర పట్టణంలో ఇళ్ల యజమానులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో కొంత వివాదం నెలకొంది. పలువురు కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఇండ్లు కోల్పోయిన వారికి స్థలాలు, పరిహారం విషయంలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మూడో లైన్ కోసం దాదాపు 126 ఎకరాల వరకు అవసరం ఉందని అధికారులు తేల్చారు.విలువైన భూము లు కోల్పోతుండడంతో రైతులు పరిహారం విషయంలో ససేమిరా అంటున్నారు. చింతకాని, నాగులవంచ,అనంతసాగర్ తదితర ప్రాంతాల్లో విలువైన భూములను రైతులు కోల్పోతున్నారు. ఖమ్మం నగరంలో నర్తకి థియేటర్, రైల్వే ఓవర్ బ్రిడ్జి కింది ప్రాంతం, సారథినగర్, బుర్హాన్‌పురం తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున ఇళ్లు తొలగించాల్సి ఉంది. మెరుగైన పరిహారం చెల్లించి, భూసేకరణ జరపాలని బాధితులు ఇప్పటికే ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

## తాపీ మేస్త్రి దారుణ హత్య

**రామచంద్రపురం :** కె. గంగవరం మండలం కూళ్ళ గ్రామం లో సత్తి సువర్ణ రత్నం( 35) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వివాహేతర సంబంధం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు తెలుస్తోంది. తాపి మేస్త్రి గా పనిచేస్తున్నసత్తి సువర్ణ రత్నం(శివ )కు అదే గ్రామానికి చెందిన వివాహిత మహిళ తో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. మరో తాపి మేస్త్రి మంచాల వెంకట సూర్య చంద్ర పథకం ప్రకారం సువర్ణ రత్నం ను మద్యం సేవించేందుకు కూళ్ళ- పామర్రు రోడ్డు వద్దకు తీసుకెళ్లారు. మద్యం సేవించిన అనంతరం ఇరువురు గొడవ పడి సువర్ణ రత్న పీక ను మంచాల వెంకట సూర్య చంద్ర బ్లేడ్ తో కోసాడు. తరువాత సూర్య చంద్ర సమీపంలో ని పంట పొలంలోఉన్న బురదలో సువర్ణ రత్నం ను ఉబలో తొక్కి పడేసి ఊపిరి ఆడకుండా చేసి హతమార్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పామర్రు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించారు.. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ..

# రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు అనడానికి ఇంతకన్నా నిదర్శనం కావలా





## బీజేపీ కార్యకర్తలపై దాడిని తీవ్రంగా ఖండించిన బొక్క బాల్ రెడ్డి

**రాజేంద్రనగర్,జనవరి07** రాష్ట్ర బీజేపీ కార్యాలయం,అక్కడ ఉన్న కార్యకర్తలపై కాంగ్రెస్ గూండగిరిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవు అనడానికి ఈ ఘటన ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు.నిన్న మజ్లిస్ పార్టీ ఫేక్ హడావిడిపై తాము నిరసన తెలిపితే తమను అరెస్ట్ చేశారని,ఇప్పుడు కాంగ్రెస్ గూండాలు దాడి చేస్తే పోలీసులు అసలు వారిని అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. పోలీసు ప్రధాన కార్యాలయం సెక్రటేరియట్, అసెంబ్లీ లాంటి ప్రాంతాలకు కూతవేటు దూరంలో ఉండగా దాడి విషయం పోలీసులు ముందే తెలుసుకోలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు.దాడి జరిగిన తర్వాత కూడా పోలీసులు కేవలం బీజేపీ కార్యకర్తలను భయభ్రాంతులకి గురిచేసే విధంగా ప్రవర్తించడం,పోలీసు వ్యవస్థకే మాయని మచ్చ అని మండిపడ్డారు.దాడి చేసిన వారు కాంగ్రెస్ కార్యకర్తలు అని,ఇలా దాడి చేయకూడదని, టీపీసీసీ అధ్యక్షుడు ప్రకటించడం కన్నా పోలీసులకు ప్రత్యక్ష సాక్ష్యం కావలా అని ప్రశ్నించారు.టీపీసీసీ అధ్యక్షుని మాటల ద్వారా,వారు కాంగ్రెస్ కార్యకర్తలు అని తేలిందని,ఈ కుట్ర అంతా గాంధీభవన్ లో ప్లాన్ చేసిందని,కావున పోలీసులు వెంటనే గాంధీభవన్ ను తమ ఆధీనంలోకి తీసుకుని ఈ కుట్ర ఎలా జరిగిందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు.సెక్షన్ 30 అమలు అనేది కేవలం బీజేపీ నాయకులకేనా లేక అందరికీ వర్తిస్తుందా అనేది హైదరాబాద్ పోలీస్ కమీషనర్ తెలియజేయాలని కోరారు.గాయపడ్డ కార్యకర్తలు అధైర్యపడవద్దని,ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజు దగ్గరలో ఉందని బాల్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన దుర్ఘటనలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కాసం వెంకటేశ్వర్లుకు తలపై బలమైన గాయం కావడంతో వారిని హుటాహుటిన నాంపల్లి కేర్ ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆయనను బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,బిజెపి అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్ దగ్గరుండి ఆస్పత్రికి తరలించినట్లు వివరించారు.

# రిజర్వేషన్లు మారితే ఏంటీ...

మరో 9 రోజుల్లో మున్సిపాలిటీ పాలక వర్గం పదవి కాలం ముగియనుండడంతో వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార, ప్రతి పక్ష పార్టీలు దృష్టి పెట్టాయి. గత ఏడాది క్రితం సర్పంచ్‌ల పదవి కాలం ముగియడం తో గ్రామాల్లో ప్రత్యేక పాలనను ప్రభుత్వం కొనసాగిస్తుంది. దీంతో పాటు మండలం వ్యవస్థ ఎంపిటిసి, జెడ్పిటిసి పదవి కాలం ముగిసినప్పటికీ ఎన్నికలను నిర్వహించ డంలో ప్రభుత్వం వెనుక అడుగు వేస్తుంది.దీంతో పాటు మరో 9 రోజుల్లో మున్సిపా లిటీ పాలకవర్గం పదవి కాలం ముగియ నున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో సైతం ప్రత్యేక పాలన దిశగా ప్రభుత్వం అడుగులు వేయనుంది. ఈ నేపథ్యంలో ఒక పక్కన సం క్రాతి పండుగకు ఇందిరమ్మ రైతు భరోసా పేరుతో రైతులకు పెట్టుబడి సహాయం, నిరు పేదలకు నూతన రేషన్ కార్డు ల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను సైతం వేగవంతం చేస్తూ వాటిని ప్రజలోకి తీసు కుని వెళ్లి అనుకూలత పెంచుకోవాలన్న ల క్ష్యంతో గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు ప్రణాళిక రచిస్తోంది.కానీ కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మనే స్థాయిలో వర్గ పోరు నడుస్తుంది. వనపర్తిలో స్థానిక ఎమ్మెల్యే మే ఘారెడ్డి రాకను శాసనసభ ఎన్నికల ముందు నుండి వ్యతిరేకించిన ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వర్గం, గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పార్టీ మార్పు వ్యవహారాని వ్యతిరేకి స్తున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత వర్గం ల మధ్య త్రీవ స్థాయిలో వర్గ పోరు నడు స్తుంది.దీంతో పాటు అలంపూర్ నియోజ కవర్గంలో ఎంఎల్‌సి చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు రాకను ఏఐసిసి కార్య దర్శి సంపత్ కుమార్ సైతం వారి రాకను వ్యతిరేకించగా ప్రస్తుతం వారు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న పరిస్థితి. కానీ రెండు వర్గాలలో మాత్రం పార్టీలో పరో క్షంగా కలిసి నట్లుగానే చర్చ నడుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్గ పోరును నిలువరించేందుకు పార్టీ తీసుకునే నిర్ణయాల పైనే ఆసక్తి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో చిన్న జిల్లాల ఏర్పాటు చేయడంతో మేజర్ గ్రామ పంచా యతీలను విలీన గ్రామాలను మున్సిపాలి టీలుగా మార్చగా ఒక పర్యాయం




మున్సిపా లిటీ ఎన్నికలు సైతం జరిగాయి. రాష్ట్రంలో కులగణన కార్యక్రమం సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. దీంతో మున్సిపాలిటీ పరిధిలో ఆయా వార్డులో కు ల గణన ప్రకారంగా రిజర్వేషన్లు సైతం మారె అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది రిజర్వేషన్లు మారితే ప్రస్తుత ఉన్న వార్డులు కాకుండా ఇతర వార్డుల నుండి పోటి చేయాలా ఒక వేళ పోటి చేసిన గెలుపు దక్కుతుందా లేక మహిళల రిజర్వేషన్ అయితే తమ కుటుం బంలోని మహిళలను పోటీలో నిలబెట్టాలా అనే సమాధానాలు లేని పలు ప్రశ్నలుగా నాయకుల ఊహలో మెదులుతున్నాయి. జిల్లాలో తమ పార్టీలు బలంగా ఉండా లంటే మున్సిపాలిటీలు కీలక పాత్రను పోషి స్థాయి. స్థానిక సంస్థలో తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు, పాలన పట్ల ప్రజలు అందరు హస్తం వైపు ఉన్నారని కాంగ్రెస్ నాయకులు ధీమాను వ్యక్తం చేస్తు న్నప్పటికి సంవత్సర కాలం నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని ప్రజలంతా తిరిగి బిఆర్ఎస్ వైపు చూస్తు న్నారని స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ పార్టీ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్, బిఆర్ఎస్ అగ్ర నాయకులు ధీమాలను వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబందించి మున్సిపాలిటీ పాలక వర్గం ముంగిపు కాకముందే గ్రౌండ్ స్థాయి లో తమ తమ ఎత్తుగడలో బిజీగా ఉన్నారు గడిచిన 10 ఏండ్ల తరువాత తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రతిపక్ష పార్టీలు అయిన బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నుండి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో పాటు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అప్పటికే ఉన్న బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన చైర్మన్, వైస్ చైర్మ న్‌ల అవిశ్వాస తీర్మానం పెట్టి ఆ స్థానంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ పై జెండాను ఎగురవేసింది.గతంలో జరిగిన మున్సిపా లిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ చేతిలో ఓడిపోయి నాయకులుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండగా ప్రభుత్వం మారిన వెంటనే చాలా మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రె స్ లోకి చేరారు ఇప్పటి వరకు బాగానే ఉన్న అసలు సమస్య ప్రారంభం అయింది.గతంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, ఎదుగు తున్న నాయ కులు, బిఆర్ఎస్ నుండి వచ్చిన కౌన్సిలర్లు నాయకులు పెరగడంతో తమకే టికెట్ వస్తుందని ఇప్పటికే ఆయా వార్డులో చెప్పు కుంటూ చావులు, అనారోగ్యాలు పాలు అయిన వారిని పరామర్శలు సైతం చేస్తు ఉన్నంతలో ఆర్థిక సహాయాలు చేస్తూ మరొ క వైపు యువత తమ వైపు ఉండేలా ఇప్పటి నుండే వారిని మచ్చిక చేసుకుంటున్నారు . దీంతో ప్రతిపక్ష పార్టీల కంటే కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య మరింత పెరుగుతోంది.

# అడ్డంగా బుక్కైన కేటీఆర్

**హైదరాబాద్ :** పార్ములా ఈ కారు రేసులో కీలక విషయాలు బయటపెట్టింది తెలంగాణ ప్రభుత్వం. రేసు నిర్వహించిన గ్రీన్ కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు కోట్లాది రూపాయల లబ్ది చేకూరినట్టు వెల్లడించింది. ఎన్నికల బాండ్ల ద్వారా ఆ పార్టీకి రూ. 41 కోట్లు లబ్ది చేకూరినట్టు తేల్చింది. దీంతో ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారం మరో మలుపు తిరిగింది.ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ఏసీబీ విచారణకు డుమ్మా కొట్టారు మాజీ మంత్రి కేటీఆర్. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం సంచలన విషయాలు బయటపెట్టింది. ఫార్ములా- ఈ రేస్ నిర్వహించిన గ్రీన్ కో కంపెనీ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి కోట్లాది రూపాయల లబ్ధి చేకూరిందని తేల్చేసింది.బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో రూ. 41 కోట్లు చెల్లించింది గ్రీన్ కో సంస్థ. బీఆర్ఎస్ పార్టీకి గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థలు ఏకంగా 41 సార్లు ఎన్నికల బాండ్ల రూపంలో ముడుపులు చెల్లించింది. ఆ జాబితాను బయటపెట్టింది ప్రభుత్వం.రేస్‌కు సంబంధించిన చర్చలు మొదలైనప్పటి నుంచి బాండ్లను కొనుగోలు చేసింది గ్రీన్ కో సంస్థ. 2022 8 ఏప్రిల్ నుంచి అక్టోబర్ 10 మధ్య ఆయా బాండ్లను కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిసారి కోటి విలువ చేసే బాండ్లు కొనుగోలు చేసింది గ్రీన్ కో కంపెనీ.ఈ వ్యవహారానికి



కౌంటర్ చేయలేక బీఆర్ఎస్ తర్జనభర్జన పడుతోంది. చివరకు మీడియా చిట్ చాట్‌లో కొన్ని విషయాలు బయటపెట్టారు కేటీఆర్. గ్రీన్ కో ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది 2022 ఏడాది మాత్రమేనని చెప్పిన ఆయన, ఫార్ములా- ఈ రేసు జరిగింది 2023లో జరిగిందన్నారు. గ్రీన్ కో సంస్థ ఎలక్టోరల్ బాండ్లు కాంగ్రెస్, బీజేపీకి కూడా ఇచ్చిందని చెప్పే ప్రయత్నం చేశారు.పార్లమెంట్ ఆమోదించిన ఎలక్టోరల్ బాండ్లు ఇవ్వడం అవినీతి ఎలా అంటారన్నది కేటీఆర్ మాట. తెలంగాణ ప్రభుత్వం బయటపెట్టిన వివరాలతో బీఆర్ఎస్ మరింత ఇరుకున పడిపోయినట్టు కనిపిస్తోంది. ఈ కేసు నుంచి కేటీఆర్ బయటపడడం కష్టమనే వాదన మరింత బలంగా మారిందని అధికార పార్టీ నేతల మాట.

## బిజెపి కార్యాలయం పై దాడి చేయడం అమానుషం

**బిజెపి కార్యాలయం పై దాడి చేయడం సరికాదు**

**నవీన్ గుప్త**



**టేక్మాల్,జనవరి07(సూర్య రేఖ)** నాంపల్లిలో బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు గుడ్లు,రాళ్లతో కార్యాలయంపై దాడి చేయడం సరైంది కాదని టేక్మాల్ బిజెపి అధ్యక్షులు నవీన్ గుప్తా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిజెపి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసి శాఖ పరమైన చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## పిహెచ్ డి పూర్తి చేసిన ఆంగ్ల స్కూల్ అసిస్టెంట్ సలోమి స్నేహలతకు సత్కారం..




**రాజేంద్రనగర్,జనవరి07** ఇటీవల సెంట్రల్ యూనివర్సిటీ నుండి విద్యాబోధన విభాగంలో పిహెచ్ డి పూర్తి చేసిన ఆంగ్ల స్కూలు అసిస్టెంట్ సలోమి స్నేహలతను శివరాంపల్లి ఆంగ్ల స్కూలు కాంప్లెక్స్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ సమక్షంలో శివరాంపల్లి ఉపాధ్యాయ బృందం, ఆంగ్ల భాషా కంప్లెక్ ఉపాధ్యాయులందరూ ఘనంగా సన్మానించారు.ఉన్నత విద్యలో పిహెచ్ డి చేయడం ఎంతో సంతోషకరమని స్నేహలత ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు కిషన్ తో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు,స్కూలు కాంప్లెక్స్ కు హాజరైన ఉపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి, యూటీఎఫ్ జిల్లా బాధ్యులు వెంకటప్ప,పీఆర్‌టీయూ మండల బాధ్యులు సుదర్శన్, ఎస్టీయూ మండల బాధ్యులు వెంకటయ్య,ఈఎల్‌టీఏ అధ్యక్షులు మొగులయ్య, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు అనురాధ,డాక్టర్ రూపాదేవి,ఉపాధ్యాయులు అంజయ్య, నరసింహచారి,వేంకటేశ,మాధవి,కవిత,సులక్షణ,శ్రీదేవి,యామిని,కరుణాకర్,రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

**మంత్రి పొంగులేటి**



**వరంగల్:** ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం, 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ. పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని అప్డేట్ చేస్తున్నాం. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం.
రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు 2 లక్షల రుణమాఫీ చేశాం. సన్న వడ్లు పండించిన రైతన్నలకు 500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడి పై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం







**నిజాంపేట,జనవరి07(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పదవి బాధ్యతలు చేపట్టి శంకరంపేటకు బదిలీపై వెళ్లిన ప్రభాకర్,ను పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి యాదగిరి,హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగికి బదిలీపై వెళ్లడం మరో పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించడం బాధ్యత అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సేవలు అందించిన ప్రభాకర్ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,ప్రభుత్వ పాఠశాలను ప్రవేట్ పాఠశాలగా తీర్చిదిద్దిన అయనకు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ప్రభాకర్,ను అలాగే మండల విద్యాధికారి బాధ్యతలు చేపట్టిన సాంగాని యాదగిరి,తో పాటు పాఠశాలకు నూతన ఉపాధ్యాయులుగా నియమితులైన టీచర్లను పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్,శ్రీలత,ఇంతియాజ్ బాను, బాల్ లక్ష్మి, ప్రమీల, ఉమామహేశ్వర్, రవీందర్, శ్రీకాంత్, నవీన్ రత్నాకర్,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే కాలంలో తక్కువ మానవ ప్రమేయంతో కొన్ని పంటల్ని సాగు చేసే పద్ధతులు రానున్నాయి





**దేశంలో వ్యవసాయం,పారిశ్రామికీకరణ, పట్టణీకరణలలో అనేక మార్పులు రాబోతున్నాయి..**
**వ్యవసాయ యాంత్రికీరణలో కొత్త కొత్త పద్ధతులు అందుబాటులోకి..**
**వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య**




**రాజేంద్రనగర్,జనవరి07** రానున్న ఏళ్లలో తక్కువ మానవ ప్రమేయంతో కొన్ని పంటల్ని సాగు చేసే పద్ధతులు రానున్నాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య అభిప్రాయపడ్డారు. ''వ్యవసాయ ఇంజనీరింగ్'' అత్యంత ప్రాధాన్యమున్న అంశంగా మారుతోందని ఆయనన్నారు. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మంగళవారం ప్రారంభమైన "ఫార్మ్ ఇంప్లిమెంట్స్ అండ్ మిషనరీ" 39వ వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం - అఖిల భారత వ్యవసాయ పనిముట్లు, యాంత్రికీకరణ సమన్వయ పరిశోధనా ప్రాజెక్టు, ఐసిఏఆర్ - సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, భోపాల్ లు మూడు రోజుల పాటు ఈ వర్క్ షాప్ ని నిర్వహిస్తున్నాయి. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి దేశంలో వ్యవసాయం, పారిశ్రామికీకరణ, పట్టణీకరణలలో అనేక మార్పులు వస్తున్నాయని జానయ్య అన్నారు. అదేవిధంగా పంటల సరళి, ఉత్పత్తి,ఉత్పాదకతలో వివిధ మార్పులు వస్తున్నాయని వివరించారు. వ్యవసాయ యాంత్రికీరణలో కొత్త కొత్త పద్ధతులు వస్తున్నాయన్నారు. ట్రాక్టర్ వినియోగం నుంచి నేడు డ్రోన్లు,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటలీకరణ విధానాలు సాగులో వస్తున్నాయన్నారు. వ్యవసాయ యాంత్రీకీకరణలో అధునాతన పనిముట్లు, యంత్రాల ఆవశ్యకత రోజురోజుకీ పెరుగుతుందన్నారు. 2047 వికసిత్ భారత్ నాటికి యువతని వ్యవసాయం వైపు ఆకర్షితుల్ని చేసేందుకు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని జానయ్య సూచించారు. మొబైల్స్, డ్రోన్లు వంటి అధునాతన టెక్నాలజీలతో రైతులు శ్రమ, మానవ రహిత విధానాల్లో సాగు చేసే పరిస్థితులు రానున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యవసాయ విద్యలో అమ్మాయిల శాతం రోజు రోజుకి అధికమవుతుందని ఆయన తెలిపారు. సమాజం అభివృద్ధిలో సాగుతున్నప్పుడు వివిధ రంగాల్లో మహిళల పాత్ర అధికం అవడం అనివార్యమన్నారు. ఏఐసిఆర్ పిలో ఉన్న ఖాళీలు భర్తీ చేయడానికి సత్వరం చర్యలు తీసుకుంటామన్నారు. అగ్రి రోబోటిక్స్ వంటి కొత్త కొత్త టెక్నాలజీలపై ఏఐసిఆర్ పి లు ప్రారంభించాలని, అందులో తెలంగాణను భాగస్వామిగా చేయాలని డాక్టర్ జానయ్య ఐసిఏఆర్ అధికారుల్ని కోరారు. వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రికల్చర్ ఇంజనీరింగ్) డాక్టర్ ఎస్ఎన్ ఝా అన్నారు. ఈ అంశంపై ప్రధాని ప్రత్యేక సమీక్ష చేశారన్నారు. 2047 నాటికి సాగులో 75 శాతం యాంత్రీకరణ సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన వివరించారు. ఈ లక్ష సాధనకు రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. వ్యవసాయం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశం అయినందున రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఇప్పటికే అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు లేఖలు రాశారని తెలిపారు ఆ దిశగా రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని ఝా సూచించారు. అదేవిధంగా మరిన్ని అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు కావలసిన అవసరం ఉందన్నారు. అధునాతన టెక్నాలజీలను ఉపయోగించినప్పుడే ఉత్పత్తి ఉత్పాద కతలు అధికమవుతాయనీ,యువత సాగు వైపు ఆకర్షితులు అవుతారని ఝా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐసిఏఆర్ ఏడిజి (అగ్రికల్చర్ ఇంజనీరింగ్) డాక్టర్ కెపి సింగ్,ఐసిఏఆర్ - సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ భోపాల్, డైరెక్టర్ డాక్టర్ సిఆర్ మెహతా, అకోలా వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ ఏ వి విఎం.మయాండే,ఐసిఏఆర్-ఐసిఏఈ భోపాల్ శాస్త్రవేత్త డాక్టర్ సిడి సావంత్, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ రఘురామి రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ,వర్సిటీ ఏఐసిఆర్ పి,ఎఫ్ఐఎం హెడ్ డాక్టర్ పి.రాజయ్య, విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు, బోధనా సిబ్బంది,రైతులు, విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు దీనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రచురణలని విడుదల చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..



**నిజాంపేట,జనవరి07(సూర్యరేఖ)**మండల పరిధిలోని శౌకత్ పల్లి తాండ గ్రామానికి చెందిన మడావత్ జంల్లి,కి ఆరోగ్యరీత్యా వైద్య పరీక్షల నిమిత్తం రూ. 40 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య నాయక్,సూరా రాములు, లాల్యానాయక్,రాజు నాయక్,శంకర్ నాయక్,జైపాల్ నాయక్,మైపాల్ నాయక్,పాకీరా,రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..



**నిజాంపేట,జనవరి07(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి సాంగని యాదగిరి, ఆధ్వర్యంలో 'టిఆర్ టిఎఫ్' క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ నిజాంపేట మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నవీన్ రత్నాకర్,మహేశ్వర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేశపతి మోహన్,సంఘ సభ్యులు వినయ్,స్వామి,శివ రాజయ్య,శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, రాజేందర్, శ్రీనివాస్,శ్రీకాంత్,ఇంతియాజ్ భాను,తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ హైస్కూల్ లో వైద్య శిబిరం



**నిజాంపేట,జనవరి07(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని హైస్కూల్ లో మంగళవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో విద్యార్థుల బరువు, ఎత్తు,హిమోగ్లోబిన్ శాతము,పోషకాహార లోపం,చర్మవ్యాధులు,దంత సమస్యల గురించి పరీక్ష చేయడంతో పాటు తగిన మందులను అందించామని మెడికల్ ఆఫీసర్ సంతోషి అన్నారు. ఇలాంటి శిబిరాల వలన విద్యార్థులలో ఉన్న పోషకాహార లోపాన్ని నిర్మూలించి వారి శారీరక,మానసిక ఎదుగుదలకు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి,మెడికల్ ఆఫీసర్ సిద్ధిరాములు ఏఎన్ఎం జయంతి, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య,అర్జున్, నరేష్,చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్లా, పాల్గొన్నారు.

## మల్లాపూర్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జనవరి 07 (సూర్యరేఖ)**

**మల్లాపూర్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.**





మంగళవారం ఓల్డ్ మల్లాపూర్ ఇదమ్మ టెంపుల్ వద్ద రూ. 60 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్లాపూర్ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. మల్లాపూర్ లోని వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ.స్రవంతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్





**విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్, నగదు పారితోషికం అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జనవరి 07(సూర్యరేఖ)** మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హైస్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.హబ్సిగూడ డివిజన్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి లు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రధమ శ్రేణి,ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి,బ్యాచ్ లను,ప్లేట్లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.......... తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందజేసినట్లు తెలిపారు.క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రధమ శ్రేణి,ద్వితీయ శ్రేణి, తృతీయశ్రేణి,బ్యాచ్ లను విద్యార్థులకు పంపిణీ చేశామని వివరించారు.ఆర్థికంగాపై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ దని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం ముట్టడి

**బిజెపి మాజీ ఎంపీ దిష్టిబొమ్మ దహనం..**

**ఉప్పల్,జనవరి 07(సూర్యరేఖ)** తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఏఐసీసీ అగ్ర నాయకురాలు,వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి మాజీ ఎంపీ రమేష్ బీదురి దిష్టిబొమ్మను బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ... మాజీ ఎంపీ రమేష్ భిధురి వెంటనే క్షమాపణ చెప్పాలని,బీజేపీ నుండి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రమేష్ బిదురిపై బిజెపి చర్యలు తీసుకోకపోతే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ యూత్ అధ్యక్షులు జయంత్,కాప్రా అధ్యక్షులు ప్రశాంత్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్,బాపి రెడ్డి,వినేష్, పాషా,మహేష్,తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నిరసన కార్యక్రమం చేపట్టిన యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట




**యాచారం,జనవరి07(సూర్యరేఖ)** యాచారం మండల కేంద్రంలో దివ్యాంగుల భవనములో రంగారెడ్డి జిల్లా సత్యసాయి సంస్థల సహకారంతో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగులకు సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమము జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దివ్యాంగుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. దివ్యాంగుల ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య మాట్లాడుతూ. దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు,కొత్త పించన్లు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెంచుతామన్న పించన్లు,దివ్యాంగుల భవనానికి రూ 5 లక్షల కేటాయించాలని కోరారు. వెంటనే వారు స్పందిస్తూ దివ్యంగులకు ఎలాంటి సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమములో సీఐ నరసింహరావు, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు డేరంగుల ఈశ్వర్,సత్యసాయి సేవ సంస్థల జిల్లా నాయకులు దినావన్ రావు,సెర్ప్ డైరెక్టర్ అనిల్ కుమార్, జిల్లా ప్రదాన కార్యదర్శి యాచారం జంగయ్య జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ సలీం,కొమ్ము రాములు,జిల్లా నాయకులు గువ్వల యాదయ్య మద్దెల బాల్ రాజు,ఆకుల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కానుకగా 317 జీవో బాధితులను సొంత జిల్లాలకు పంపాలి..



**నిజాంపేట,జనవరి7(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతిలోపు 317 జీవో బాధితులను వెంటనే సొంత జిల్లాలకు పంపించాలని,317 జీవో అమలై మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు నిరసన తెలియజేయడం జరిగింది.ఈ నిరసనలో రాష్ట్రీయ పండిత పరిషత్ ఉపాధ్యక్షులు చంద్రకాంత్,పాఠశాల హెచ్ఎం పద్మారెడ్డి,ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్,నరేష్,కుమారస్వామి,షాదుల్లా పాల్గొన్నారు.

## హైదర్షాకోట్‌లో మహిళ దారుణ హత్య..



**గండిపేట్,జనవరి07** ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది.నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం...బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామం నర్సారెడ్డికాలనీలో ఓ గుడిసెలో నివసించే మొగులమ్మ (40) అనే మహిళ కొన్నాళ్లుగా ఇళ్లల్లో కూలిపనులు చేసుకుంటూ జీవన కొనసాగిస్తుంది. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మొగులమ్మ భర్త కొన్నాళ్ల క్రితం మృతిచెందడంతో తన పదేళ్ల కుమారుడిని సొంతూరులో ఉంచి నగరంలో కూలిపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నది.కాగా, మంగళవారం తెల్లవారుజామున మొగులమ్మ గుడిసెలో విఘతజీవిగా కన్పించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ కొరకు ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వవద్దు..

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్**



**ఉప్పల్,జనవరి 07 (సూర్యరేఖ)** నాచారం డివిజన్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 6795 ఇప్పటివరకు వెరిఫికేషన్ పూర్తి అయినవి 2383 ఇంకా 4412 వెరిఫికేషన్ చేయవలసి ఉన్నది.వెరిఫికేషన్ కొరకు సుమారు 23 మంది సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.కార్పొరేటర్‌కు కొన్ని ప్రాంతాల నుండి వెరిఫికేషన్ కొరకు డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు రావడంతో మంగళవారం నాచారంలో జరుగుతున్న వెరిఫికేషన్ ప్రక్రియను కార్పొరేటర్ శాంతి సాయి జనశేఖర్ పర్యవేక్షించడం జరిగింది.వెరిఫికేషన్ కొరకు ఎవరు కూడా ఎవరికీ డబ్బులు ఇచ్చే అవసరం లేదని,ఎవరు కూడా ఇవ్వవద్దని,ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.మిగిలిన అందరి ఇంటి వద్దకు వచ్చి వెరిఫికేషన్ చేస్తారు.ఎవరు కూడా అపోహ పడొద్దు అని కార్పొరేటర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జనశేఖర్, విట్టల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రింగ్ రోడ్డులో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్..

**20 కార్లకు బ్లాక్ స్టిక్కర్లు తొలగించి చలాన్లు విధింపు**



**ఉప్పల్,జనవరి07(సూర్యరేఖ)** ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాపిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ ను ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు.కారు డోర్ అద్దాలకు బ్లాక్ స్టిక్కర్ ఉన్న వాహనాలను ఆపి ఉప్పల్ ట్రాపిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి స్వయంగా బ్లాక్ స్టిక్కర్లను తొలగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.రూల్స్ కి విరుద్ధంగా ఉంటే తగు చర్యలతో పాటు జరిమానాలు విధిస్తామన్నారు. మంగళవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 20 కార్లను ఆపి బ్లాక్ అద్దాల స్టిక్కర్లను తొలగించి ఒక్కొక్కరికి రూ.700 లు చలాన్లు వేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ బాబ్యానాయక్, ఎస్ఐ లు బాలనరేష్,రమేష్,ఏఎస్ఐ భారతి లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**ఇబ్రహింపట్నం,జనవరి07(సూర్యరేఖ)** సావిత్రిబాయి పూలే వర్ధంతినీ పురస్కరించుకొని ఏలిమినేడూ గ్రామంలో సహాపక్తి భోజనాల కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి హాజరైనారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దేశంలో మహిళలకు చదువు కోసం ఎంతో కృషి చేసి మహిళలందరికీ చదువు నేర్పిన గొప్ప నాయకురాలు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాదులు వేశారని అన్నారు.మహిళ విద్య కోసం ప్రాధాన్యతన ఇచ్చారని తెలిపారు.చిన్నతనం నుండే ఎన్నో అవమానాలు పడుతూ తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలసి సమాజంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా ఎన్నో రకాల ఉద్యమాలు నిర్వహించిన గొప్ప సంస్కర్తలు సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే అని తెలిపారు. కులమతాలకు అతీతంగా ఆ కాలంలోనే మహిళలకు చదువు నేర్పడం కోసం ఎంతో కృషి చేసింది సావిత్రిబాయి పూలే.ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని బాలికల విద్య కోసం విశేషమైనటువంటి కృషి చేసినారు సావిత్రిబాయి పూలే అనీ కొనియాడారు.దేశవ్యాప్తంగా నిత్యా సోదరులు విపరీతంగా పెరిగిపోతున్నాయి సామాన్యులకు ధరలు అందుబాటులో లేకుండా ఉన్నాయి.ధరలను బిజెపి ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు.రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకుల వస్తువులను అందజేయాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని తెలిపారు.మహిళలకు ముఖ్యంగా 2500 ప్రతినెల ఇస్తామని చెప్పినటువంటి వాటిని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆశలత,రాష్ట్ర నాయకురాలు మస్కు అరుణ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ సుమలత,ఇందిరా,మున్ని, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీపై మండి పడ్డ కాంగ్రెస్ నాయకులు




**రామయంపేట,జనవరి 07(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టిపిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసిందన్నారు.తప్పు చేయలేనప్పుడు కోర్టుకు ఎందుకు వెళ్లడం అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేల్చడం ఎంతవరకు సమంజసం అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలు కావడంతో వారి ఆశలు అడియాసలు అయ్యాయన్నారు.ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా భూస్థాపితం అయిందన్నారు.ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అనేది కలగానే మిగిలిపోతుందన్నారు.అధికారం కోల్పోయామనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు.తెలంగాణను ఇచ్చిన పార్టీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారని అన్నారు.దేశానికి,రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీయే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం రూ.500 కే గ్యాస్ సిలిండర్,ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు,ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.త్వరలోనే రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా,ఏ పాలకులు చేయని అప్పులను బీఆర్ఎస్ పార్టీ చేసి గతంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత మీకే దక్కిందన్నారు.అసలు,వడ్డీ కలిపి నెలకు రూ. 6500 కోట్లు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదని,బీఆర్ఎస్ పాలనలో ప్రగతిభవన్, సచివాలయంలోనికి పోలేని పరిస్థితులు ఉండేవన్నారు.ఇవాళ ప్రజలు స్వేచ్ఛగా మంత్రులను, అధికారులను కలుస్తున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల పనితీరు అని చెప్పవచ్చున్నారు.గత పది సంవత్సరాల కాలంలో హరీష్ రావు,కేటీఆర్,కవిత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు చేసింది ఏముందని అన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు, నిరుద్యోగులకు, నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి చేయూతను కల్పిస్తూ ముందుకు కొనసాగుతుందన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించే నైతిక హక్కు కూడా మీకు లేదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విప్లవ కుమార్,మామిడి సిద్ధ రాములు,తౌర్యానాయక్,ఎర్రం సత్యం,బొట్ల బాబు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట బందు విజయవంతం..







## బైపాస్ రోడ్డుకు స్వస్తి పలకండి..

**రామాయంపేట,జనవరి 07(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున వర్తక,వ్యాపార సంస్థలు స్వచ్ఛంద బంద్ నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెదక్ టు ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రామాయంపేట మండలం పరిధిలో బైపాస్ రోడ్ నిర్మాణం చేయడంతో వ్యాపారస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.బైపాస్ రోడ్ నిర్మాణం వల్ల వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, రామాయంపేట అభివృద్ధి కుంటుపడుతుందని, గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రామాయంపేట ప్రస్తుతం చిన్న మండలంగా మారి అభివృద్ధికి నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బైపాస్ రోడ్ నిర్మాణం కాకుండా గతంలో ఉన్న రహదారినే విస్తరణ చేసి జాతీయ రహదారిగా కొనసాగించాలని తద్వారా రామాయంపేట అభివృద్ధి చెందుతుందని వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు. బైపాస్ రోడ్ నిర్మాణం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.బంధు సందర్భంగా ఏ లాంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి పోలీసులు ముందు చర్యలు చేపట్టారు. బందు విజయవంతం చేసినందుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు చిలుకానగర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**విద్యుత్ శాఖ ఏ.ఈ.వినయ్ కుమార్ రెడ్డి**




**ఉప్పల్,జనవరి 07(సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 8వ తేదీ బుధవారం 11 కెవి మల్లికార్జుననగర్ లీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ చిలుకానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మల్లికార్జున నగర్, నయగూడ, కుమ్మరికుంట, చిలుకానగర్,న్యూ రాంనగర్,శివాలయం ఏరియా,ప్రభుత్వ పాఠశాల ప్రాంతం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో వ్యక్తిత్వ వికాస పాఠాలు..




**ఉప్పల్,జనవరి 07 (సూర్యరేఖ)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వ్యక్తిత్వ వికాస నిపుణులు మోహన్ పాటిల్, మాచనపల్లి బాపూరావ్ లు ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. నిజాయితీ,చిత్తశుద్ధి, విశ్వాసం,కలిసి పనిచేసేలా ఇతరులను ప్రేరేపించడం, లక్ష్యం ఏర్పాటు చేసుకోవడం, నిబద్ధత, అభిరుచి, నిర్ణయం తీసుకోవడం, జవాబుదారీతనం, బృందంగా పనిచేయడం,ఆవిష్కరణ,ధైర్యం, వినయం,తాదాత్మ్యం వంటి లక్షణాలను నొక్కి చెప్పడం ద్వారా నాయకత్వ లక్షణాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్,కార్యక్రమ సమన్వయ కర్త ఎన్ఎస్ఎస్ పిఓ కార్యక్రమ అధికారి జె.విశ్వనాథ్ కుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ, పి.వెంకటేశ్వర్లు, భాగ్యరేఖ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల దాడిని ఖండించిన శంకర్‌పల్లి బిజెపి నాయకులు



**శంకర్ పల్లి,జనవరి 07(సూర్యరేఖ)** హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంపై మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల దాడిని శంకర్‌పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్,మున్సిపల్ ఇంచార్జి వాసుదేవ్ కన్నా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అటాక్ చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.తాము తలుచుకుంటే కాంగ్రెస్ ఆఫీస్ ను తగలబెడతామని హెచ్చరించారు.అసలు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా.? అని ప్రశ్నించారు.నిరసన తెలిపే పద్ధతి ఇదేనా అని నిలదీశారు.కాంగ్రెస్ దుర్మార్గ రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు.పోలీసుల సమక్షంలోనే ఆ పార్టీ కార్యకర్తలు దాడిచేశారని మండిపడ్డారు.కాంగ్రెస్ నేతలు తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.తాము సమాధానం చెబితే ఆ నేతలు రోడ్లపై తిరగలేరన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు గండయ్య,నాయకులు భయానంద్,రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## ఇంటిపై దీపావళి బాంబులతో దాడి..

**లక్ష్మాపూర్ లో ఘటన..**






**రామాయంపేట,జనవరి 07(సూర్యరేఖ)** మంగళవారం అర్ధరాత్రి ఒక ఇంటిపై దీపావళి బాంబులతో దాడి చేసిన ఘటన రామాయంపేట మండలంలో చోటుచేసుకుంది.మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో రమేష్ గౌడ్ అనే వ్యక్తికి చెందిన ఇంటిపై అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు దీపావళి బాంబులు ఒకచోట చుట్టి గడ్డి తగులబెట్టి ఇంటిపై వేశారు. దీంతో భారీ శబ్దం వచ్చి మంటలు చెలరేగడంతో వెంటనే బయటకు వచ్చిన ఇంటి సభ్యులు మంటలు ఆర్పి వేశారు.ఇంటి పైకప్పు ధ్వంసం అయింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై బాలరాజు విచారణ చేపట్టారు. కొందరు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేయడంతో పూర్తిస్థాయిలో విచారణ చేసి నిందితులను పట్టుకుంటామని అన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**బిజెపి నాయకులు..**

**రామయంపేట,జనవరి 07(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఓబీసీ నాయకులు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట ప్రకటించిన పథకాలు అమలు చేయాలని కోరుతూ మండల తహసిల్దార్ రజనీకుమారి,కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురిచేసిందన్నారు.కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ప్రకటించిన పథకాలు ఏమైనా అమలు చేశారా.? మంగళవారం రామాయంపేట మండలంలో ఓబీసీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు బక్కయ్యగారి యాదగిరి,సీనియర్ నాయకులు వెలుముల సిద్ధరాములు,ఎర్రం శ్రీనివాస్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వెలుముల రమేష్,ఓబీసీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం అవినాష్ రెడ్డి, సందీప్,నితిన్ తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానం నిలపాలి





**ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి..**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం,జనవరి 07(సూర్యరేఖ)** పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానం నిలపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తాహసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ పారదర్శక పాలనపై ధరణి,ల్యాండ్ కేసులు,కోర్టు కేసులు,ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఫారెస్ట్ భూ సమస్యలు,సంబంధిత అంశాలపై తాహసిల్దారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ,సక్సెషన్, కోర్టు కేసులు,టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి,ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు.అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి,తూప్రాన్ జై చంద్రరెడ్డి, సంబంధిత తాహసిల్దార్లు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా వరికుప్పల తిరుమలేష్





**ఇబ్రహింపట్నం,జనవరి07(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన వరికుప్పల తిరుమలేష్ ఎన్నికయ్యారు.ఈ మేరకు మంగళవారం భారతీయ వడ్డెర సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వడ్డెర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య మాట్లాడుతూ...దేశంలో అధిక శాతం వడ్డెర కులస్తులు వివిధ రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీలుగా ఉన్నారని,తెలుగు రాష్ట్రాలలో మాత్రం వడ్డెర కులాన్ని బీసీ జాబితాలో చేర్చి వడ్డెర కులానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా భారతీయ వడ్డెర సమాజ సేవ సంఘం జాతీయ అధ్యక్షులు వెంకటేష్ మౌర్య ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల వారు ఎలాగైతే వారి సత్తాను చాటి వారి రిజర్వేషన్లు సాధించుకున్నారో,అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోను వడ్డెర కుల సత్తాను చాటి వడ్డెర కులస్తులకు దక్కవలసిన ఎస్టి రిజర్వేషన్ను వడ్డెర కుల ఐక్యమత్యంతో సాధించుకుందామని అన్నారు.అనంతరం రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా వరికుప్పల తిరుమలేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వరికుప్పల తిరుమలేష్ మాట్లాడుతూ. వడ్డెరుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కొమ్మరాజుల శేఖర్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రూప మహేశ్వరి,రంగారెడ్డి జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ పాఠశాలలో..జాతీయ రోడ్డు ప్రమాద మహొత్సవాలు..



**కొల్చారం,జనవరి 07 (సూర్యరేఖ)** కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామ ప్రాథమికొన్నత పాఠశాల నందు జాతీయ రెడ్డు భద్రతామాస ఉత్సవాల్లో భాగంగా తేది మంగళవారం రంగోలి పాటిలు",ట్రాఫిక్ సిగ్నల్,రోడ్డు భద్రతకు సంబంధిన వాటిపై నిర్వహించడం జరిగింది.ఈ పొటిల్లో 6,7,8 తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వారికున్న ఆలోచనలను చక్కగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్, యశోద,పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ఎం.లక్ష్మయ్య, యాదగిరి, సుకన్య, కమల,మాధవి, సుధారాణి,త్రిజట,తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



**రామాయంపేట,జనవరి 07(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో సరస్వతి భర్త వెంకట్ కిష్టారెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.16 వేలు మెదక్ ఎమ్మెల్యే. డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషి మేరకు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మామిడి సిద్దిరాములు,డైరెక్టర్ నందు మైపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి సతీష్,వైస్ ప్రెసిడెంట్ కరికి ప్రశాంత,ఎస్టి సెల్ అధ్యక్షులు నినావత్ మహేందర్ పాల్గొన్నారు.

## ప్రజల దృష్టి మార్చడానికి బిజెపి కార్యాలయంపై దాడి..

**బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్**



**తుర్కయంజాల్,జనవరి07(సూర్యరేఖ)** రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజాపాలన,ప్రజా రోధనగా మారిందని ప్రజల దృష్టి మళ్ళించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకు ఒక కొత్త నాటకం తెర మీదకు వస్తుందని అన్నారు.నాంపల్లిలో బిజెపి ప్రధాన కార్యాలయంపై దాడికి దిగినారు.ఇలాంటి దాడులకు భయపడేది లేదని జరిగిన సంఘటనలో బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని,ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు అన్నారు.

## ఎక్సైజ్ వేలంపాటలో పాల్గొనాలి..

**ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.దేవేందర్ రావు**



**రాజేంద్రనగర్,జనవరి07** ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టే వేలంపాటకు ఆసక్తి గలవారు వచ్చి వాహనాలను వేలంపాటలో దక్కించుకోవాలని శంషాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.దేవేందర్ రావు సూచించారు.ఈ మేరకు ఆయన మంగళవారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు.గతంలో గంజాయి ఇతర మద్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన రెండు ఆటోలు 13 ద్విచక్ర వాహనాలు వేలం వేయనున్నట్లు ఆయన తెలిపారు.ఆసక్తి కలిగిన వారు బుధవారం వేలంపాటలో పాల్గొని వాహనాలను దక్కించుకోవాలని సూచించారు.

# జాతీయస్థాయిలో రాష్ట్రానికి పేరు తేవాలి.





**రామాయంపేట క్రీడలకు నేలవు..**
**ఎల్లవేళలా క్రీడలకు క్రీడాకారులకు చేయూతనిస్తా..**
**రామాయంపేట మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**రామాయంపేట,జనవరి 07(సూర్యరేఖ)** ఆటలు ఆరోగ్యానికి మానసిక వికాసానికి ఎంతో తోడ్పడతాయని,ప్రతి ఒక్కరూ ఆటలను సాధన చేయాలని మల్కాజిగిరి,రామాయంపేట మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. రామాయంపేట పట్టణానికి చెందిన యువజ్యోతి ఆర్చరీ, ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాథమిక విలువిద్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరమైన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... సాధన చేసి రామాయంపేట మెదక్ పట్టణాలకే కాకుండా రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో విలువిద్య,ఫుట్బాల్లో పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు క్రీడలు సాధన చేయడం వల్ల ఆరోగ్యం, మానసిక శక్తి పెరుగుతుందన్నారు. ఒత్తిడి లేక గెలుపు ఓటములపై అవగాహన పెరుగుతుందన్నారు.సీఎం రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో ప్రతిభ కనబరిచి నా కస్తూరి హర్షవర్ధన్ ఆయన ప్రశంసించారు.జాతీయస్థాయిలో ఫుట్బాల్ క్రీడాకారుడు శరత్చంద్ర బుల్లెట్ ను కూడా ఆయన ఆశీర్వదించారు. హైదరాబాద్ ఫుట్బాల్ టోనీలో ప్రతిభ చూపిన యువజ్యోతి క్రీడాకారులు పాటు భానుదాస్ అభిరామ్ గోపాలస్వామి తదితరులకు క్రీడా ధృవపత్రాలు అందజేశారు అంతక్కుముందు ఆయన శివ జ్యోతి ఆర్చరీ ప్రాథమిక శిక్షణ కేంద్రాన్ని బాణం వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతం రావు, పోచమ్మల అశ్విని,శ్రీనివాస్,జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పుట్టి రాజు,శ్రీధర్ రెడ్డి,శివ ప్రసాద్ రావు,శంకరయ్య,కుమార్ సాగర్,మార్నింగ్ స్టార్స్ రామాయంపేట క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బసనపల్లి మల్లేష్,రెడ్డమైన నరేష్, చింతల స్వామి, బాలకృష్ణ,సుంకోజి దామోదర్, అమరేందర్ రావు, దోమకొండ యాదగిరి, నమూళ్ళ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ..







**మైలార్ దేవ్ పల్లి డివిజన్ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం..**
**కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాసిరకం కుదరదు..**
**రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జనవరి07** అభివృద్ధి పనులు నిర్ణీత వ్యవధిలో పూర్తయ్యేలా దృష్టి సారించాలని,పనుల్లో ప్రగతి ఉండాలని రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. డివిజన్ లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టినా వాటిని నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని డివిజన్ పరిధిలో లక్ష్మీగూడ,బృందావన్ కాలనీలలో ఆయన మున్సిపల్,జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులకు పనుల గురించి పలు సూచనలు చేశారు.అనంతరం తోకల శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ...అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టిన నాణ్యత ప్రధానమని అన్నారు. నాణ్యత లోపాలు తలెత్తితే సహించబోయేది లేదన్నారు.నిర్మాణాల్లో నాణ్యతకు ప్రాధాన్యతమివ్వాల ని, కాంట్రాక్టర్ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాల న్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వినియోగించి అభివృద్ధి పనులు చేపడుతున్న నేపథ్యంలో పనుల నాణ్యతపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. పనులను నాణ్యతలో అనుమానాలు ఉంటే ప్రజలు తన దృష్టికి తేవాలని పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజిఎం రేణుక, సిబ్బంది డివిజన్ అధ్యక్షులు జనార్ధన్, హనుమంత్ రెడ్డి,తలారి చిన్న, పాండు, రంజిత్ సింగ్,రాజు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి







**కనీస మౌలిక సదుపాయాలను కల్పిస్తా..**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**గండిపేట్,జనవరి07** రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. మంగళవారం గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.మంచిరేవులలోని ఇంద్రమ్మకాలనీలో రూ.కోటితో యూజీడీ,వీడీసీసీ రోడ్,మంచిరేవులలోని ఇందిరమ్మ కాలనీలో రూ.30 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి,మంచిరేవులలో రూ.30 లక్షలతో రోడ్డు బీజేఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం,మంచిరేవులలో రూ.30 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం,నార్సింగిలోని బాలాజీనగర్ లో రూ.2 కోట్లతో డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం, నిసార్ హోటల్ వద్ద వీడీసీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.15 లక్షలు,మంచిరేవులలోని 10 వ వార్డ్ లో స్మశాన వాటిక అభివృద్ధి కోసం రూ.కోటి,సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి వైఎస్ఆర్ విగ్రహం వరకు డివైడర్ నిర్మాణ పనులకు రూ.40 లక్షలు,గండిపేట్ సర్కిల్ నుంచి హెచ్డీఎఫ్సీ బ్యాంక్ వరకు వీధి దీపాల కొరకు రూ.15 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. తాను ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన తీసుకొని పనిచేస్తున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు,వీధి దీపాలు, డ్రైనేజీ,పారిశుధ్యం వంటి సమస్యలతో పాటు స్మశాన వాటికలు, పార్కులు,ప్లే గ్రౌండ్లో,చెరువుల పునరుద్ధరణ వంటి అన్ని సదుపాయాలను ప్రజలకు చేరువ చేస్తానని అన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చర్యలు చేపడతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,టీపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి,నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ నగాపూర్ణ శ్రీనివాస్,వైస్ చైర్మన్ విజయ్ బాబు,గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్,నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,పాపి రెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్,ప్రేమ్,దుబ్బ లక్ష్మణ్, శ్రీరాములు, బి.రవి, ప్రవీణ్ యాదవ్, నర్సింహులు, హరిశంకర్, కౌన్సిలర్ కిరణ్, రాము,తదితరులు పాల్గొన్నారు.



## మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ..


**ప్రజాభిప్రాయ సేకరణతో నూతన ఒరవడి..**
**బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల**



**గండిపేట్,జనవరి07** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరఫున ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి సమస్యలను అధికారులకు వివరించి పరిష్కారంలో నూతన ఒరవడిని సృష్టిస్తున్నామని ఆయన వివరించారు.మంగళవారం మున్సిపల్ పరిధిలో ప్రజాభిప్రాయాన్ని సేకరణ నిర్వహించారు అందులో భాగంగా హుడా కాలనీ లాలమ్మ గార్డెన్ కూడలి,అంజమ్మ గార్డెన్ ల వద్ద రహదారుల నిర్వహణ సరిచేయాలని,సుందర్ గార్డెన్ లీకేజీలను సరిచేయాలని పార్టీ దృష్టికి తీసుకువచ్చారు.దీంతో విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు డిఈ,ఏఈలకు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం సీతారాం దూళిపాల మాట్లాడుతూ...సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఉన్నారు. ప్రజలు రోజుల తరబడి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ సమస్యలను పరిష్కరించే రోజుల తరబడి అనుభవించిన నరకానికి స్వస్తి పలకవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రూపారెడ్డి, లక్ష్మణరావు,గుట్టమీద నరేందర్,గౌరికంటి విఠల్, సంఘం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, కిరణ్,షేక్ ఆరిఫ్,ఆరిఫ్ మహమ్మద్,బొడ్డు శ్రీధర్, విజయలక్ష్మి, సుమ,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాపతి వద్దు..కుమ్మర ముద్దు..

**కుమ్మర సంఘం నాయకులు**




**రాజేంద్రనగర్,జనవరి07**కుమ్మర పేరు సామాజిక,అస్తిత్వం,ఆత్మ గౌరవానికి ప్రతీక అని తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు.రాష్ట్రంలోని కుమ్మర సామాజిక వర్గం కుమ్మర పేరుతో నిలబడుతూ తమ స్థితిత్వాన్ని ఆత్మగౌరాన్ని కలిగి దేశ సంప్రదాయ సంస్కృతి వారసత్వ చారిత్రక రక్షణలో కుమ్మర వృత్తి గణనీయమైన పాత్ర పోషించడం చారిత్రక వాస్తవం అని వ్యాఖ్యానించారు.మంగళవారం హైదరాబాద్ తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయంలో కులాల పేరుల మార్పుపై అభ్యంతరాలను స్వీకరించే క్రమంలో కుమ్మరపేరుకు ప్రజాపతి పర్యాయపదంగా చేర్చడంపై అభ్యంతరాలను ఆహ్వానించారు.ఈ మేరకు తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయంత్ రావ్,దయానందులు మాట్లాడుతూ...కుమ్మరపేరుకు ప్రజాప్రతి పేరును పర్యాయపరంగా చేర్చడం వల్ల రాష్ట్రంలో కుమ్మరులు సాంఘికంగా,ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.విద్యా,ఉద్యోగ ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని వివరించారు.కావున ప్రజాపతి వద్దు..కుమ్మరి ముద్దు అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం బీసీ కమిషన్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,కార్యదర్శి విభాగాల అధ్యక్షులు కే.లక్ష్మినారాయణ, ఎ.వెంకటేష్, ఎన్.నాగేష్, ఎగ్గిషెట్టి వీరయ్య, ఎన్ శ్రీనివాస్, శ్యాంకుమార్, గోవర్ధన్ ,కే సత్యనారాయణ, యువజన విభాగం అధ్యక్షులు కాకులారం కృషణ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ భరోసా కేంద్రంలో వీడియో కాన్ఫరెన్స్ హాలు ప్రారంభం





**మెదక్,జనవరి07(సూర్యరేఖ)** మెదక్ జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి మెదక్ భరోసా కేంద్రంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను ప్రారంభించారు.ఈ హాలు ద్వారా బాధితులు కోర్టుకు రాకుండా తమ వాంగ్మూలంను నేరుగా భరోసా సెంటర్ నుంచి కోర్టుకు నివేదించవచ్చు.ఇక నుంచి పోక్సో కేసు బాధితులు అందరూ ఇక్కడి నుండే తమ సాక్షాలను కోర్టుకు తెలియజేస్తారు.ఈ కార్యక్రమం పిల్లల న్యాయ ప్రక్రియలో వారి సౌకర్యాన్ని, గౌరవాన్ని ప్రాధాన్యతగా భావిస్తూ,సురక్షితమైన,మద్దతు కల్పించే వాతావరణాన్ని అందిస్తుందని అన్నారు.అనంతరం ఎస్పీ భరోసా సిబ్బంది పనితీరును పరిశీలించి,వారికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ ఎస్ మహేందర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్,ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,భరోసా సెంటర్ కోఆర్డినేటర్ సౌమ్య,లీగల్ అడ్వైజర్స్ శ్వేత,సిబ్బంది పాల్గొన్నారు.

# హీరోయిన్‌గా మెగా డాటర్ రీ ఎంట్రీ



టాలీవుడ్ మెగా డాటర్ నిహారిక కొణిదెల సినిమాలకు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తమిళ చిత్రం మద్రాస్ కారన్ లాంటి బ్లాక్ బస్టర్ కొట్టిన మలయాళ నటుడు షాన్ నిగమ్ ఈ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. కలైయరసన్, ఐశ్వర్య దత్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు.ల ఈ సినిమాకు వాలిమోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం పొంగల్ కానుకగా.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. మద్రాస్‌లో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.



## అనిల్ రావిపూడితో మెగాస్టార్ మూవీ..

# ముహూర్తం ఫిక్సయినట్లేనా.?

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ఇటీవల వరుస సినిమాలకు ఒకే చెబుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా ఒకే చేసిన మెగాస్టార్ మరో క్రేజీ కాంబోను లైన్‌లో పెడుతున్నాడు. పటాస్, ఎఫ్ 2, ఎఫ్3 సినిమాలతో సూపర్ హిట్‌లు అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో చిరంజీవి ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ సినిమా సంక్రాంతి కానుకగా అధికారికంగా ప్రారంభం కాబోతున్నట్లు తెలుస్తుంది. సినీ ప్రముఖుల సమక్షంలో జనవరి 15న పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూలై నుంచి రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేయనున్నట్లు టాక్. షైన్‌స్క్రీన్స్ సంస్థ నిర్మించనున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ కథానాయకుడిగా నటిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ చిత్రం జనవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇక వశిష్ట దర్శకత్వంలో చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ సినిమా 'విశ్వంభర' వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఆర్జే బాలాజీ సూర్య 45 చిత్రానికి టైటిల్ ఫిక్స్


కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఆర్జే బాలాజీ దర్శకత్వంలో నటిస్తోన్న సూర్య 45. ఈ చిత్రానికి టైటిల్ ఫిక్స్ చేశారన్న వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రానికి పెట్టైక్కరన్ టైటిల్‌ను ఫైనల్ చేశారని, దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. మరి రాబోయే రోజుల్లో ఆర్జే బాలాజీ టీం నుంచి అఫీషియల్ అప్‌డేట్ వస్తుందేమో చూడాలి. ఈ చిత్రంలో ఆర్జే బాలాజీనెగెటివ్ రోల్‌లో కనిపించనున్నాడట. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నాడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి. స్క్రిప్ట్‌లోని కోర్ పాయింట్‌పై ప్రభావం పడకుండా సూర్య సార్ కోసం చాలా మార్పులు చేశామని.. సినిమా టైటిల్ కూడా ఫైనల్ చేశామని ఇప్పటికే ఆర్జే బాలాజీ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన సూర్య చేతిలో గొడ్డలి పట్టుకున్న ప్రీ లుక్ స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. సూర్య మరోవైపు స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో సూర్య 44 లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి రెట్రో టైటిల్‌ను ఫిక్స్ చేశారు.రెట్రో టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.



# 'పుష్ప 2 రీలోడెడ్'

## 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ యాడ్ చేస్తున్న మేకర్స్.!

అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాహుబలి 2 రికార్డుతో పాటు బాలీవుడ్ అత్యధిక కలెక్షన్ల రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ క్రమంలోనే పుష్ప 2 మేకర్స్ సినిమా లవర్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను యాడ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. జనవరి 11 నుంచి యాడ్ చేసిన 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ జత చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ డిలీటెడ్ సీన్స్‌లో పుష్ప ఎంట్రీ సీన్‌లో వచ్చిన ఫైట్‌లో వాటర్‌లో పడడంతో కట్ అయిన సీన్‌ను యాడ్ చేస్తుండగా.. దీనితో పాటు కన్నడ నటుడు తారక్ పొన్నప్పతో వచ్చే యాక్షన్ సీన్‌ని కూడా జత చేయబోతున్నట్లు తెలుస్తుంది.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,